ఏయూ అభివృద్ధి కార్యక్రమాలపై గవర్నర్ సమీక్ష

విశాలాంధ్ర-విశాఖ సిటీ: ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రగతి, వర్సిటీలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ సంతోషం వ్యక్తం చేశారు రాజ్ భవన్ లో ఆంధ్రవిశ్వవిద్యాలయ ప్రగతి, నూతన విద్యా విధానం అమలుపై నిర్వహించిన సమావేశంలో గవర్నర్ పాల్గొన్నారు. సమావేశంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి, రిజిస్టర్ ఆచార్య వి కృష్ణమోహన్ లు పాల్గొని ఏయులో జరుగుతున్న అభివృద్ధిని వివరించగా, గవర్నర్ హర్షం వ్యక్తంచేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నూతనంగా నెలకొల్పిన ఇంక్యుబేషన్ కేంద్రాలు, పరిశ్రమల సహకారంతో ఏర్పాటైన అడ్వాన్స్ రీసెర్చ్ ల్యాబ్, ప్లేస్మెంట్స్‌లో గణనీయమైన అభివృద్ధి, ఇంటిగ్రేటెడ్ బిబిఏ-ఎంబీఏకోర్స్ నిర్వహణ, ఫుడ్ సైన్స్, ఎన్విరా న్మెంటల్ ఇంజనీరింగ్ వంటి నూతన కోర్సులను ప్రారంభించడం పట్ల గవర్నర్ సంతోషం వ్యక్తంచేశారు. గవర్నర్ ను ఏయుకు రావాలని వీసీ ప్రసాద్ రెడ్డి ఆహ్వానించగా గవర్నర్ త్వరలో ఏయుకు రావడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య కే. హేమచంద్ర రెడ్డి,ఉన్నత విద్యాశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జె. శ్యామల రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు : కలెక్టర్ డా.ఎ మల్లిఖార్జున

విశాలాంధ్రబ్యూరో-విశాఖపట్నం: న్యాయవాదిగా, ఆర్థిక వేత్తగా, రాజకీయ వేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కలెక్టర్ ఎ. మల్లికార్జున అన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా శుక్రవారం ఉదయం స్థానిక ఎల్ ఐ సి జంక్షన్, అంబేద్కర్ సర్కిల్ వద్ద గల ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ డా. ఏ మల్లికార్జున, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జెడ్పీ చైర్ పర్సన్ జె.సుభద్ర, జేసీ కె.ఎస్.విశ్వనాధన్, ఎంపీ ఎమ్ వి వి సత్యనారాయణ, ఎమ్ ఎల్‌సి వరుదు కళ్యాణి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస మూర్తి, సమాచార శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ మణి రామ్, లతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్, కార్పొరేటర్ బిపిన్ కుమార్ జైన్, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ రమణమూర్తి, జీవీఎంసీ అదనపు కమిషనర్లు డా. వై శ్రీనివాసరావు, ఎస్ ఎస్ వర్మ, డా.సన్యాసిరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ పోర్టులో: అంబేద్కర్ 132 వ జయంతి వేడుకలను విశాఖపట్నం పోర్టు అథారిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా పోర్టు చైర్మన్ టి.కె.రామ చంద్రన్ రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ దేశానికి చేసిన సేవను కొనియాడారు. కార్యక్రమాన్ని పోర్టు ఎస్సీ ఎస్టీ అధికారులు సంక్షేమ సంఘం ఉద్యోగుల సంఘం సంయుక్తంగా నిర్వహించాయి. పోర్టు ఎస్సీ ఎస్టీ అధికారులు సంక్షేమ సం ఘం అధ్యక్షులు ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్య దర్శి దేవేశ్వరరావు, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎల్ బి అప్ప న్నలు పర్యవేక్షించారు. కార్యక్రమంలో పోర్టు డిప్యూటీ చైర్మన్ దుర్గేష్‌కుమార్ దూబె, చీఫ్ విజిలెన్స్ పిఎన్ ఎల్. స్వామి పోర్టు విభాగా ధిపతులు పాల్గొన్నారు.

ఏపీ ఈపీడీసీఎల్ లో : అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరిం చుకొని ఆ మహనీయునికి ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఘనంగా నివాళులర్పించింది. శుక్రవారం ఉదయం సంస్థ కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో ఉన్న డా,, బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు, డైరెక్టర్లు బి.రమేష్ ప్రసాద్, ఎ.వి.వి. సూర్యప్రతాప్ లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఎండి మాట్లాడారు. కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు అచ్చి రవికుమార్, వి.విజయలలిత, డి.సుమన్ కళ్యాణి, సి.శ్రీని వాసమూర్తి, బి.రామ చంద్రప్రసాద్, ఎం.రామకృష్ణ, ఎ.వెంక టేశ్వరరావు, ఎం.రవీంద్ర, జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెందుర్తిలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన శరగడం

విశాలాంధ్ర-పెందుర్తి : జీవీఎంసీ 96వ వార్డు బీసీ కాలనీ అంబేద్కర్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని మాజీ కార్పొరేటర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీ.సీ సెల్ జనరల్ సెక్రెటరీ శరగడం చిన అప్పలనాయుడు శుక్రవారం ప్రారంభించారు. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా అప్పలనాయుడు ఆర్థిక సాయంతో అంబేద్కర్ నగర్ లో భారీ విగ్రహాన్నిస్థానికులు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో 96 వార్డు పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన దళిత బహుజనులు కార్యక్రమంలో పాల్గొని జయహెూ అంబేద్కర్ అంటూ నినదించారు. అలాగే అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి సాయం అందించిన శరగడం చిన అప్పల నాయుడు సేవా తత్పరితను వారంతా వేనోళ్ల కొనియాడారు. అప్పలనాయుడుకు ఘన స్వాగతం పలికిన బహుజనులు పూలవర్షం కురిపించి అభిమానం చాటుకున్నారు. ఈ సందర్భం గా అప్పలనాయుడు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సేవలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు వేగి శ్రీనివాసరావు, అవగడ్డ సోమనాయుడు, కంది పెల్లి తాతారావు, కొరాన పోతమ్మ,, ఎర్రినీ బాబురావు, లాలం అప్పలనాయుడు, పొట్నూరు రాంబాబు, కాకర రమణ, మేడిశెట్టి శ్రీను, అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

అసెంబ్లీ తీర్మానం రద్దు చేయాలి : ఆదివాసీ జేఏసీ

విశాలాంధ్ర-అరకులోయ: ఆర్థికంగా సామాజికంగా,రాజకీయంగా అభివృద్ధి చెందిన బోయ వాల్మీకులు రాజ్యాంగంలో పొందుపర్చిన ప్రకారం బిసిఏ కేటగిరీలో ఉండి రిజర్వేషన్ పొందుతున్న వారిని అమాయకులైన ఆదివాసీల తెగలలో కలుపుతామని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడం అశాస్త్రీయమని అసెంబ్లీ తీర్మానం రద్దు చేయాలని ఆదివాసీ జేఏసీ అరకుజోన్ అధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయానికి ఎదురుగా శుక్రవారం దీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ జేఏసీ సలహాదారులు,అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లామాజీ అధ్యక్షులు కోడా సింహాద్రి మాట్లాడుతూ ఆదివాసీతెగలకు బోయవాల్మికుల కులం మధ్య తేడా వివరించారు. ఆదివాసులు కొండల్లోదొరికే తీగదుంపలు, చేమదుంపలు, మండికూర ఆహారంగా తీసుకుంటే బోయవాల్మికులేమో మటన్ కర్రీ,మటన్ బిరియాని ఆహారంగా తీసుకుంటారని తెలిపారు. పండగల విషయానికి వస్తె ఆదివాసీ లేమో నెలదోసం,అమ్మతల్లి దోసం,కొత్తకొత్త,జోల్ల వంటి పండుగలలో ప్రకృతిని పూజిస్తే బోయవాల్మికులెమో వినాయకచవితి, ఆధునిక దసరా దీపావళి పండగలుచేసుకుంటారనీ ఆయన వివరించారు. అయితే ఇన్ని వైరుధ్యాలు ఉన్నాయని తెలిసికూడా అసెంబ్లీ తీర్మాణం చేయటం అశాస్త్రీయమని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి నందో, అంబేద్కర్ సేవాసంఘం అధ్యక్షుడు జర్రెల సాంబమూర్తి, గెమ్మెలి వికాస్, లకే బొంజుబాబు,కొర్ర ధనుర్జయ్,ఆదివాసీ జేఏసీ కొకన్వీనర్లు చట్టు మోహన్, కిల్లో ఆనంద్,సమర్డి గోపాల్, కిల్లోబుద్దు,బురిడి ప్రసాద్,వాంతాల కామేష్, గిరిజన ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు జాన్ని సింహాచలం,ఆనంద్,తరడ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి

కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: అంబేద్కర్ మనకు ఇచ్చిన రాజ్యాంగం స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. బాబాసాహెబ్ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 132 వ జయంతిని పురస్కరించుకొని ఎస్.సి. సంక్షేమ శాఖ ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ. ప్రజల దృష్టికి వచ్చిన ఏ సమస్యనైనా జిల్లా యంత్రాం గానికి తెలియజేస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. కార్యక్ర మంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, అనకాపల్లి ఎంపీ డాక్టర్ బి.వి. సత్యవతి, జేసీ ఎం. జాహ్నవి, జిల్లా రెవెన్యూ అధికారి పి. వెంకటరమణ, వైస్ జెడ్ పిపి బి.వరాహ సత్యవతి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి టి.అజయ్ బాబు, బీసీ సంక్షేమ శాఖ డిడి కే. రాజేశ్వరి, ఎంపీపీ గొర్లె సూరిబాబు, డిఏవి సభ్యులు అప్పారావు, అప్పలరాజు, రాబాక మధు పాల్గొన్నారు.

అందరికీ రాజ్యాంగ ఫలాలు

కలెక్టర్ సుమిత్‌కుమార్

పాడేరు: దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలకు కుల మతాలకు అతీతంగా రాజ్యాంగ ఫలాలు అందాలనే ఆశయంతో రాజ్యాంగ నిర్మాణా నికి కృషి చేసిన రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ భారత ప్రజల మనసులలో చిరస్థాయిగా నిలిచారని కలక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. అంబేద్కర్ 132 వ జయంతిని పురష్కరించుకొని కలక్టరేట్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలక్టర్, స్థానిక శాసన సభ్యులు, ఎస్పీ, జేసి, డిఆర్ఓ, ఐఎంఎ అధ్యక్షులు తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కే. భాగ్యలక్ష్మి, ఎస్పీ తుహిన్ సిన్హా, జేసి జే. శివ శ్రీనివాసు, డిఆర్ఓ పి.అంబేద్కర్, ఐఎంఎ అధ్యక్షులు టి. నరసింగరావు, కలక్టరేట్ సిబ్బంది, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఆర్‌టిసి కాంప్లెక్స్ ఆవరణలో కలక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ తుహిన్ సిన్హా, జేసి జే. శివ శ్రీనివాసు, పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో : జిల్లా పోలీసు కార్యాలయంలో కలక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ తుహిన్ సిన్హా, జేసి జే. శివ శ్రీనివాసు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ కూడలిలో: కలెక్టర్‌తో పాటూ ఎస్పీ తుహిన్ సిన్హా, జేసి శివ శ్రీనివాసు, ఐటిడిఏ పీఓ వి. అభిషేక్ తదితరులు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

సామాన్య భక్తులే ముఖ్యం

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్యదైవం శ్రీవరాహాలక్ష్మీనృసింహ స్వామివారి నిజరూప దర్శనంకు ఏర్పాట్లన్ని యుద్ధ ప్రాతిపదికన జారుతున్నాయి ఈ. ఓ త్రినాధరావు, డి.ఈ.ఓ సుజాత, ఈ.ఈ శ్రీని వాసరాజు, పోలీస్ ఉన్నత అధికారి భీమారావు, అన్నేపు నరసింహ మూర్తి తెలిపారు. ఉచితం, రూ.300/- రూ.1,000/-, వివిఐపీ రూ.1,500/-లు టిక్కెట్లు విక్రయాలు జరుగు తాయని వారు పేర్కొన్నారు. ఒక గంటకు సుమారుగా 4క్యూలైన్లు లో భక్తులు 5 నుండి 6 వేల మంది భక్తులు దర్శించుకుంటారని ఈ. ఈ తెలిపారు. పిదప పోలీస్ అధికారులు మాట్లాడుతూ ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్, క్రైమ్, ఆక్టోపస్, అదనపు బలగాలు ఉపయోగిస్తున్నామని, ప్రతి ఒక్కరు భక్తుల పట్ల సామరస్యంగా మెలగాలని అందరికీ ఆదేశించామన్నారు. మేము సామాన్య భక్తులకు దర్శనమయ్యే విధంగా పక్క ప్రణాళిక చేశామన్నారు.

వాడ వాడలా అంబేద్కర్ జయంతి

విశాలాంధ్ర-పరవాడ; మండలం లో వాడ వాడలా డాక్టర్ బి.ఆర్ అంబేద్కం ి132 జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అంబేద్కర్ సేవలను కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికి ఆదర్శమని పేర్కొన్నారు. సింహాద్రి ఎన్టీపీసీలో ఓఅండ్ఎం జీఎం డిపి పాత్ర, ఫైనాన్స్ సీజీఎం బి.రామారావు, యుఎస్ఎస్‌సీ జీఎం గోవిం దరాజన్ అంబేద్కర్‌కు నివాళులర్పించారు. శాకుంతలం ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో సంస్థ హెచ్‌వోడీలు పాల్గొన్నారు. వాడచీపురుపల్లి ఎస్సీకాలనీలో ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్, ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మి, జడ్పీటీసీ పైల సన్యాసిరాజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, మాజీ ఎంపీపీలు మాస వరపు అప్పలనాయుడు, పైలా జగన్నాధరావు తదితరులు అంబేద్కర్‌కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పేద లకు చీరలు పంపిణీ చేసారు. అనంతరం అన్నసమా రాధన ఏర్పాటు చేసారు. లంకెలపాలెంలో కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు అంబేద్కర్‌కు నివాళులర్పించారు.



కూర్మన్నపాలెం : జీవీఎంసీ 87 వార్డు పరిధిలో గల కణితి అంబేద్కర్ కాలనీలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు 87 వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో 132వ జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రగడ వేణుబాబు, వార్డ్ కార్యదర్శి ముద్దపు దామోదర్, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి కన్వీనర్ దుగ్గపు దానప్పలు, సోషల్ మీడియా కన్వీనర్ బోండా గోవిందరాజులు, అంబేద్కర్ కాలనీ వాసులు సబ్బవరపు ఈశ్వరరావు, నరవ రమణ, బలిరెడ్డి శ్రీకాంత్, బుల్లెట్ రమణ, మార్పు గోవిందా, ప్రగడ రాము, సబ్బవరపు పార్వతి, బద్ద తాతారావు, సబ్బవరపు ప్రసన్న, సబ్బవరపు ఆదిత్య, మహిళలు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

అంబేద్కర్ సాక్షిగా వామపక్ష ప్రచార భేరి!

పాదయాత్రను ప్రారంభం

విశాలాంధ్ర-అనకాపల్లి: ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బిజెపి ని సాగనంపుదాం దేశాన్ని కాపాడుకుందాం అని నినాదంతో దేశవ్యాప్తంగా సిపిఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో ప్రచార పోరు యాత్ర అంబేద్కర్ జయంతి సాక్షిగా శుక్రవారం ప్రారంభమైంది. అనకాపల్లి జిల్లా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కేంద్రం అనకాపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ప్రచార బేరిని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. ప్రతీ వ్యక్తి గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయవలసిన సమయమిది. లేకుంటే మనందరి భవిష్యత్తు చీకటిమయమై పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉమ్మడి వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రజలకు బిజెపి అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను వివరించేందుకు ఈ ప్రచార పోరు యాత్ర ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, నాయకులు వై ఎన్ భద్రం కోరుబిల్లి శంకర్రావు, తాకాస్ వెంకటేశ్వరరావు, చెల్లూరు నాగరాజు, వియ్యపురాజు, సిపిఎం నాయకులు ఏ. బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం: డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు నర్సీపట్నం పట్టణంలో శుక్రవారం అబీద్ సెంటర్ వద్ద సిపిఐ, సిపిఎం, డి.హెచ్.పి.ఎస్, వామపక్ష పార్టీ ప్రజాసంఘాలు ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. సిపిఐ, సిపిఎం జిల్లా నాయకులు మాకిరెడ్డి రామునాయుడు, డి.సత్తిబాబు మాట్లాడుతూ ప్రజావ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బిజెపిని సాగనంపుదాం దేశాన్ని కాపాడుకుందాం అని నినాదంతో ప్రచారబేరి అబీద్ సెంటర్ నుండి శ్రీ కన్యకూడలి వరకు ప్రచార కరపత్రాలతో ప్రచారభేరిని ప్రారంభించారు. కార్యక్రమంలో వామపక్ష పార్టీలు ప్రజా సంఘాలు నాయకులు డిసిహెచ్ రాజబాబు, జి.గురుబాబు, శివలంక కొండరావు, ఎ.రాజు, ఎల్.గౌరీ, ఎ.ల్.వి. రమణ, పి.లోవరాజు, వై.పాపారావు, మేకా సత్యనారాయణ, భవాని, ఎమ్. భాస్కరరావు, జి రాధాకృష్ణ, పి.బాలరాజు, కెవిఎస్ ప్రభ, ప్రసన్న, గీతా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులను అనాధలను చేయవద్దు

-సిపిఐ రాష్ట్రా కౌన్సిల్ సభ్యురాలు

ఎటపాక : పోలవరం ప్రాజెక్టు ప్రభావిత ముంపు మండలాల్లో సర్వం కోల్పోతున్న నిర్వాసితులను నిర్వాసితులను అనాధలను చేయవద్దనీ, న్యాయ బద్ధంగా పునరావాసం, పరిహారం ఇచ్చేంత వరకు ఉద్యమిస్తామని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, జిల్లా సహాయ కార్యదర్శి, గన్నవరం ఉప సర్పంచ్ కందుకూరి స్వర్ణ అన్నారు. ఎటపాక లో సిపిఐ జన చైతన్య పాద యాత్ర ప్రారంభించారు. ముందుగా సీతాపురం లో అంబేద్కర్ విగ్రహం వద్ద అంబే ద్కర్ కి నివాళులు అర్పించారు. తోలుతా గన్నవరం లో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు స్మారక స్తూపం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం జన చైతన్య పాద యాత్ర నిర్వాసితులకు న్యాయం చేకూర్చాలని ఆశిస్తూ తోటపల్లి ప్రధాన రహదారి పక్కన అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళ్ళు అర్పించి అంబెద్కర్ కు వినతి అందించారు. పాద యాత్ర బృందానికి టిడిపి నాయకులు గొల్లపల్లి అప్పల స్వామి టిడిపి గ్రామ గౌరీదేవి పేట లో సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎలీషాలా నాగరాజు,దళిత హక్కుల పోరాట సమితి నాయకులు వరద బ్రహ్మం, డివిజన్ సహాయ కార్యదర్శి వానం రాము, సిపిఐ రైతు సంఘం నాయకులు నాయకులు వల్లభ నేని సత్య నారాయణ, బలుసు పాపారావు, ఎంపిటిసి కంటే రాజు, కో అప్సన్ సభ్యులు ఎండి మెహెబూబ్, సర్పంచ్ గడ్డం భద్రమ్మ,పూస రాఘవులు, తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి: దేశంలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ మతోన్మాదాన్ని రెచ్చగొట్టి అన్నదమ్ముల్లా కలిసి ఉంటున్న అన్ని మతాల, వర్గాల ప్రజలను విడదీసే నిరంకుశ పాలనను సాగనంపి దేశాన్ని కాపాడు కుందామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. శ్రీనివాసరావు, సిపిఎం జిల్లా కమిటీ నాయుకులు జగన్ ప్రజలకు పిలుపునిచ్చారు. డా."బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సంధ్భర్భంగా పెందుర్తి కాలేజీ ఎదురుగా ఉన్నఅంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం దొగ్గవాని పాలెం వీధుల్లో ప్రచారభేరి కార్యక్రమం నిర్వహించి ప్రజా సమస్యలను తెలుసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాల కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వై.రాంబాబు, వామపక్ష పార్టీల కార్యకర్తలు రామారావు, అప్పల నాయుడు, శ్రీ రామ్,రమణ తదితరులు పాల్గొన్నారు..

గాజువాక: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం గాజువాక వంద అడుగుల రోడ్డులోనీ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రచార పాదయాత్ర ప్రారంభం అయ్యింది. తొలుత అంబేద్కర్ విగ్రహానికి వామపక్ష నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వంద అడుగుల రోడ్డు నుంచి మీ సేవ రోడ్డు నుంచి చిన గంట్యాడ, కణితి రోడ్డు మీదుగా చినగంట్యాడ కూడలి వరకు పాదయాత్ర నిర్వహించి ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. చినగంట్యాడ కూడలి లో జరిగిన సభలో వామపక్ష పార్టీల నేతలు కసిరెడ్డి సత్యనారాయణ, ఎం రాంబాబు, ఏల్లేటీ శ్రీనివాసరావు, శ్రీనివాస రాజు, జి.ఆనంద్, కె.అచ్యుతరావు, తాండ్ర కనకరాజు, అప్పారీ విష్ణు మూర్తి, కె రాజబాబు, ఏ.లోకేష్, కె.పోతన్న, దానరి అప్పారావు, వై.లక్ష్మణ్ రావు, మహిళా సమాఖ్య నాయకురాలు పిల్లా సూర్య పద్మ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మాజీ మంత్రి పరామర్శ

విశాలాంధ్ర-అరకులోయ: మండలం పద్మాపురం పంచాయితీ యండపల్లి వలస గ్రామానికి చెందిన పోస్ట్ మాస్టర్ పనిచేస్తున్న జన్ని లచ్చా కుటుంబానికి చెందిన జన్ని స్వామి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను అలాగే యుటిఎఫ్ జిల్లా కార్యదర్శ తాంగుల. చిట్టిబాబు అత్తగారైన బురిడీ పూల్మతి స్వగృ హానికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి ఒదార్చారు.ఈ పర్యటనలో అరకులోయ మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు, మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న, తదితరులు పాల్గొన్నారు

అంబేద్కర్ అందరివాడు : ఎమ్మెల్యే ముత్తంశెట్టి

విశాలాంధ్ర- ఆనంద పురం: రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బీ ఆర్. అంబేద్కర్ నేటి యువత ఆదర్శంగా తీసు కోవా లని భీమిలి ఎమ్మెల్యే ముత్తం శెట్టిశ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆనందపురంలో వేముల జంక్షన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో బడుగు, బలహీన వర్గాలకు, అనేక చట్టాలు తీసుకొచ్చిన మహెూన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బంక సత్యం, జడ్పిటిసి కోరాడ వెంకట్రావు, వైస్ ఎంపీపీలు పాండ్రింకి శ్రీను,బోట్ల ధనలక్ష్మి రామకృష్ణ, ఏఎంసి వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు, కాకర వెంకటరమణ, కన్వీనర్ కోరాడ రాంబాబు, ఉప్పాడ సీతారాం, కోరాడ అప్పలస్వామి నాయుడు, పాత్రుడు రాజు,తదితర నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకోవాలి

బిఎం.వి.ఆర్ తనయుడు సతీష్

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: బాబాసాహెబ్ అంబేద్కర్ ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ప్రముఖ వ్యాపారవేత్త, సంఘ సేవకులు ముత్యాల వెంకటేశ్వరరావు తనయుడు ముత్యాల సతీష్ అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని గవరపాలెం లో గల అంబేద్కర్ నగర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి దిశా నిర్దేశం చేసిన సేవలు ద్వారా ప్రతి ఒక్కరూ స్ఫూర్తి పొందాలన్నారు. కార్యక్రమంలో కరణం శ్రీనివాసరావు, అంబేద్కర్ యువత నేతల వెంకటేష్, నేతల సాయి, నేతల విశ్వేశ్వరరావు, రామాలయ కమిటీ సభ్యులు గణేష, నోమి పాల్గొన్నారు.

అన్ని వర్గాల వారిని ఏక తాటిపైకి

గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ ఎన్.ఎస్.టి.ఎల్ లో డైరెక్టర్ డాక్టర్ వై. శ్రీనివాసరావు, సిబ్బంది అధ్వర్యంలో, 89వ, 91వ, 92 వ, 98వ వార్డ్ లలో ఎస్సి బిసి కాలనీ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా 91,92 వార్డ్ లలో జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు , 98వ వార్డ్ లో జనసేన అభిమానులు మజ్జి సూరిబాబు, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి "ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎన్. ఎస్.టి.ఎల్ డైరెక్టర్, పలువురు ప్రముఖులు, వక్తలు మాట్లాడారు.

కె.కోటపాడు: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం మండలం లోని అనేక గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కే కోటపాడు రెల్లివీధిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి దళిత హక్కుల పోరాట సమితి, సిపిఐ మండల శాఖ ఆధ్వర్యంలో పెద్దఎత్తున పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా డి హెచ్‌పి ఎస్ అధ్యక్షుడు ఇల్లాకు రాము, సిపిఐ మండల కార్యదర్శి గొర్లె దేవుడుబాబు, సిపిఐ సీనియర్ నాయకులు వేచలపు కాసుబాబులు మాట్లాడారు. అలాగే మండలంలోని ఏ కోడూరు, సింగన్న దొరపాలెం, చౌడువాడ, సంతపాలెం గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. కార్యక్రమాల్లో సీఐ తాతారావు ఏ కోడూరు ఎస్సై రామకృష్ణ సిపిఐ నాయకులు రెడ్డి అప్పలనాయుడు, సీముసురు రామునాయుడు పాల్గొన్నారు.

దుంబ్రిగుడ: మండలంలోని ప్రధాన కేంద్రాలైన దుంబ్రిగూడ, గుంటగన్నెల దొమ్మంగిలతో పాటు మారుమూల ప్రాంతాల్లో కూడా అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు శ్రమించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. స్థానిక వైసీపీ సీనియర్ నాయకులు బాకా సింహాచలం మార్కెటింగ్ యాడ్ చైర్మన్ రాజా రమేష్ అరకులోయ జడ్పిటిసి రోషిని గుంటగన్నెల ఎంపిటిసి పద్మ వై సర్పంచ్ త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభం : మండలంలోని వాడవాడలా ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జరుపుకున్నారు. పద్మనాభం మండల జంక్షన్ వద్ద మాజీ మంత్రి భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు చే పద్మనాభంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో, మండల అధికారులు, స్థానిక ఎంపీపీ కే రాంబాబు, జెడ్పిటిసి సుంకర గిరిబాబు, వైస్ ఎంపీపీ రాజేశ్వరి ఈశ్వరరావు, అమజూరి అప్పారావు ,ఆదిబాబు వైఎస్ఆర్సిపి పార్టీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితర్లు పాల్గొన్నారు.

పెదబయలు: మండల కేంద్రంలో అంబేద్కర్ అభ్యుదయ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, మండల సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా వకృత్య పోటీలు నిర్వహించగా, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అభ్యుదయ సేవా సంఘం అధ్యక్షులు,చెండా భీమ సుందర్, మండల పరిషత్ అధికారి,ఎల్ పూర్ణయ్య, ఎంఓ, సింహాచలం, ఏటిడబ్ల్యు,వెంకటరమణ, ఎంపీటీసీల పోరం అధ్యక్షులు కే బొంజుబాబు, వైకాపా సీనియర్ నాయకులు గంపరాయి సూరయ్య మాజీ ఎంపీపీ వెచ్చంగి కొండయ్య బిసన్నీబాబు వృధ్విరాజు పోతురాజు ,గంగాధరం, మాజీ సర్పంచ్ సింహాచలం, తిరుపతిరావు, లక్ష్మీనారాయణ, అప్పారావు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



మల్కాపురం: మల్కాపురం లోని శాఖా గ్రంథాలయ అధికారి వి.అజయ్‌కుమార్ మల్కాపురం శాఖ గ్రంథాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి. ప్రతి గ్రంథాల యంలోనూ ఆయన జయంతిని ఘనంగా జరపాలని వక్తలు అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ పాత్రికేయులు యస్. చలపతిరావు, ప్రముఖ న్యాయవాది జి.కె.వి. రాజు జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి మరియు సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై. అనసూయా దేవి అన్నారు.కార్యక్రమంలో స్థానిక నాయ కులు లివింగ్ స్టన్, సన్యాసిరావు తదితరులు యువకులు పాల్గొన్నారు. అందరూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులు అర్పించారు.

యస్.రాయవరం : మండల కేంద్రం యస్. రాయవరం, వమ్మవరం, భీమవరం తదితర గ్రామాల్లో పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పలు గ్రామాల్లో దళితులు అంబేద్కర్ ఊరేగింపు నిర్వహించారు. పెదగుమ్ములూరు గ్రామంలో మాజీ ఎంపీపీ వినోద్‌రాజు, వెంకటాపురం గ్రామంలో మండల టిడిపి అధ్యక్షుడు అమలకంటి అబద్ధం లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ కాకర దేవి, ఎంపిపి కోన లోవ లక్ష్మి, వైసీపీ జిల్లా కోశాధికారి బొలిశెట్టి గోవిందరావు, మండల వైసీపీ కన్వీనర్ కొణతాల శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు, అద్దేపల్లి నూకినాయుడు, అల్లాడ నాగరాజు, శ్రీపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

ముంచింగిపుట్: మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహాన్ని ఉద్యోగస్తులు ఉద్యోగ సంఘ నాయకులు వివిధ సంఘా నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నిర్వ హించారు కిలగడ గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్132 వ జయంతిని ఆత్మ తృప్తి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది రాజయ్యఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కొమ్మ బాలరాజు ఆత్మ తృప్తి చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు అంబిడి రామంజులు రాంప్రసాద్ జి.మోహన్ రావు జగనాదం సత్యం శ్యామ్ సుందర్ స్థానిక గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.



యలమంచిలి: యలమంచిలి పట్టణ పాత జాతీయ రహదారి పక్కన మార్కెట్ కూడలి వద్ద గల అంబెద్కర్ విగ్ర హానికి ఎమ్మెల్యే యూ.వి.రమణమూర్తి రాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నెహ్రూ నగర్ అంబెద్కర్ యూత్ సభ్యులంతా కలిసి స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి,30 యూనిట్ల రక్తాన్ని సేకరించి అమ్మ బ్లడ్ బ్యాంక్ వారికి అందజేశారు. నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.నారా యణరావు, జిల్లా దళిత నాయకులు బర్రె అప్పారావు, మండే సత్యనారాయణ, కనికల్ల అమ్మాజీలను శాలువా, పూల బోకేలతో సత్కరించినట్లు యూత్ సభ్యులు గొంపాన శివ తెలిపారు. మండలంలో మేజర్ పంచాయతీ ఏటికొప్పాక గ్రామ సచివాలయంలో యలమంచిలి జెడ్పిటీసీ సేనాపతి సంధ్యారాణి అంబెద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమాలలో మాజీ డిసిసీబీ చైర్మన్ యూ.సుకుమార్ వర్మ, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి : మండలంలో శుక్రవారం పలు గ్రామాల్లో డాక్టర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నక్కపల్లి హరిజనకాలనీ, ఎంపిడివో కార్యాలయం వద్ద పాయకరావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు గొల్ల బాబురావు, రాష్ట్ర కాపు కార్పోరేషన్ డైరక్టర్ వీసంరామకృష్ణ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులులర్పించారు. ఎమ్మెల్యే బాబూరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి పాటు పడిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.అర్. అంబేద్కర్ అని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ఏనుగుపల్లి రత్నం, జెడ్‌పిటిసి గోసల కాసులమ్మ, వైఎస్ ఎంపిపి ఈశ్వరరావు, ఎంపిడివో సీతారామరాజు, ఇవోపిఆర్డీ నారాయణరావు, నక్కపల్లి సర్పంచ్ నేతల జయరత్నకుమారి, వైసీపీ నాయకులు తదితర్లు పాల్గొన్నారు.

రేఖా నెం. 18/2023/తే.12.04.2023ది గ్రామపంచాయితీ కార్యాలయము, యస్.రాయవరం

బహిరంగ వేలం ప్రకటన

అనకాపల్లి జిల్లా, యస్.రాయవరం మండలము, యస్.రాయవరం గ్రామపంచాయితీకి సంబంధించి యీ దిగువ షెడ్యూలు-1 నందు వివరించిన పనులకు సీల్డ్ టెండరును తే18.04.2023ది. మంగళవారం ఉదయం గం.11.00ని.లు నుండి మధ్యాహ్నం గం.01.00ని.లు వరకు యస్.రాయవరం గ్రామపంచాయితీ కార్యాలయంనందు పంచాయితీ కార్యదర్శి వారిచే గానీ లేక వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించి అదే రోజు మధ్యాహ్నం గం.02.00లకు అప్పటికి హాజరుగా ఉన్న టెండరు దారులు సమక్షమున తెరువబడును. ఆసక్తికలవారు షెడ్యూలు నందలి పనులకు ఎదురుగా చూపబడిన టెండరు ధరావత్తును గ్రామపంచాయితీ కార్యాలయంలో చెల్లించి రశీదు పొంది సదరు ఒరిజినల్ రశీదును టెండరు షెడ్యూలుకి జతచేసి సీలు వేసిన టెండర్లును దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు పరిగణలోనికి తీసుకోనబడవు. లీజులు కేటాయింపులను గ్రామపంచాయితీ ఆమోదంనకు లోబడి ఖరారు చేయబడును.

షెడ్యూలు-II నందలి వివరించిన బహిరంగ వేలంలను తే18.04.2023 ది మంగళవారం మధ్యాహ్నం గం.02.30ని.ల నుండి యస్.రాయవరం గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద శ్రీ విస్తరణాధికారి (పి.ఆర్. & ఆర్.డి) వారి సమక్షమున పంచాయితీ కార్యదర్శి వారిచే గానీ లేదా వారి అనుమతి పొందిన వారిచే గానీ నిర్వహించబడును. ఆసక్తి గలవారు షెడ్యూలు-II నందలి పనికి ఎదురుగా చూపబడిన ధరావత్తును పాట కాలమందు చెల్లించి పాటలో పాల్గొనవచ్చును. షెడ్యూలు-II నందలి క్రమ సంఖ్య 01కి. సంబంధించి రోజువారీ మార్కెట్టులో 2023-24 ఆర్థిక సంవత్సరంనకు ఆశీలు రుసుములు వసూలు చేసుకొను హక్కు పొందుటకు తే01.01.2023ది తేదుపరి శ్రీ మండల తాహసీల్దార్ వారు మంజూరు చేసిన రూ.1,00,000/-లు మోతుబరి ధృవపత్రం దాఖలు చేసి పాటలో పాల్గొనవచ్చును. మోతుబరి ధృవపత్రం లేనివారు అదనపు ధరావత్తుగా రూ.50,000/-లు నగదును పాటకాలమందు చెల్లించి పాటలో పాల్గొనవచ్చును. క్రమ సంఖ్య 02కి నుండి 05 వరకు షెడ్యూలు నందు ఎదురుగా చూపబడిన టెండరు ధరావత్తును గ్రామపంచాయితీ కార్యాలయంలో పాట కాలంనకు ముందుగా చెల్లించి రశీదు పొందవలెను. చట్ట ప్రకారం వేలం పాటలు పాడుటకు అనర్హులు అయినటువంటి వారు వేలం పాటలో పాల్గొనరాదు. క్రమసంఖ్య 1 రోజువారి మార్కెట్టు లీజుకు 2023-24 ఆర్థిక సంవత్సరం వరకు పొందు లీజులుకు హెచ్చు పాట మొత్తములో పాటకాలమందు చెల్లించిన ధరావత్తు మినహా పాట మొత్తం వెంటనే చెల్లించి లీజు హక్కు పొందవలసి యుండును. నిబంధనలు మేరకు స్టాంపు డ్యూటీ చెల్లించి అగ్రిమెంట్లు వ్రాసి ఇవ్వవలసియుండును. ఈ విధంగా చేసిన వారి పాట మాత్రమే ఖరారు చేయబడును. ఏ విధమైన కారణం చూపకనే షెడ్యూలు-I మరియు II నందలి టెండర్లును మరియు బహిరంగ వేలం పాటలును వాయిదా వేయుటకు గానీ, రద్దు పర్చుటకు గానీ పంచాయితీ కార్యదర్శి వారికి అధికారం కలదు. ఇందు పై వివరములకు ఎటువంటి సందేహాలు యున్ననూ యీ కార్యాలయం పని దినములలో పని వేళలులో వచ్చి పంచాయితీ కార్యదర్శి వారిని అడిగి తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు-I

క్ర.సం.	టెండరు వివరము	ధరావత్తు మొత్తం
1	గ్రామపంచాయితీ ఏరియాలలో ప్రజారోగ్య పారిశుధ్య పనుల 2023-24 ఆ. సం.లో నిర్వహణకు అవసరమగు లేబరును సరఫరా చేయుటకు మనిషికి 1కి, నెల 1కి రేటు	500/-
2.	గ్రామ పంచాయితీ పంచాయితీ పరిధిలో గల విద్యుత్ వీధి లైట్లు పనులు 2023-24 ఆ సం.లో నిర్వహణకు అవసరమగు లేబరును సరఫరా చేయుటకు మనిషికి 1కి, నెల 1కి రేటు	200/-
3.	గ్రామపంచాయితీ పంచాయితీ పరిధిలో గల మంచినీటి స్కీములు మరియు వీధి కుళాయిలు పనులు 2023-24 ఆ. సం.లో నిర్వహణకు అవసరమగు లేబరును సరఫరా చేయుటకు మనిషికి 1కి, నెల 1కి రేటు	200/-
4.	యస్.రాయవరం గ్రామపంచాయితీకి 2023-24 ఆర్థిక సం॥ నకు పారిశుధ్య పనుల నిర్వహణకు అవసరమగు మందులు ఫినాయిల్, బ్లీచింగ్ పౌడరున్నం, యం.ఎల్. ఆయిల్ వగైరాలు మరియు నిర్వహణ సామగ్రి సరఫరా చేయుటకు	1,000/-
5.	యస్.రాయవరం గ్రామపంచాయితీకి 2023-24 ఆర్థిక సం॥కు అవసరమైన మంచినీటి సరఫరా పైపులైన్లు మరియు వీధికుళాయిలు నిర్వహణ సామగ్రి సరఫరా చేయుటకు	1,000/-

షెడ్యూలు-II

క్ర.సం.	బహిరంగ వేలం పాట వివరము	ధరావత్తు మొత్తం
1	గ్రామపంచాయితీకి సంబంధించిన రోజువారి మార్కెట్టు నందలి ఆశీలు రుసుములు వసూలు చేసుకొనుటకు 2023-24 ఆ.సం.లో లీజు హక్కు పొందుటకు	5,000/-
2	యస్.గ్రామపంచాయితీ కార్యాలయమునందు పాటకాలము వరకు నిల్వవున్న పాత ఇనుప సామగ్రిని విక్రయించుటకు	2,000/-
3	యస్.గ్రామపంచాయితీ కార్యాలయమునందు పాటకాలము వరకు నిల్వవున్న పాత న్యూస్ పేపర్ విక్రయించుటకు	500/-
4	యస్.గ్రామపంచాయితీ పరిధిలో కొబ్బరిచెట్ల ఫలసాయులను పొందుటకు లీజు హక్కు కేటాయించుటకు 01.04.2023 ది నుండి 31.03.2024 వరకు అనగా 2023-24 ఆ. సం. మునకు లీజులు కేటాయించుటకు	2,000/-
5	యస్. గ్రామపంచాయితీ పరిధిలో చేపల మార్కెట్ వద్ద షాపింగ్ కాంప్లెక్స్ నందలి 04 షాపులను లీజు హక్కు కేటాయించుటకు 01.04.2023 ది నుండి 31.03.2024ది వరకు అనగా 2023-24 ఆ. సం. మునకు లీజులు కేటాయించుటకు	15,000/-

గమనిక : 1. షెడ్యూలు-I నందలి గల 1 నుండి 3 వరకు గల పనులకు సదరు పనులలో ప్రావీణ్యం గల వారిని మాత్రమే వినియోగించుకొన గల వారమనియు సదరు పనులను పంచాయితీ కార్యదర్శి వారి పర్యవేక్షణలో పంచాయితీ కార్యదర్శి వారి సూచనలు మేరకు నిర్వహించవలసి యుండునని మరియు అందుకు చెల్లించవలసిన లేబర్ పేమెంట్లును శ్రీ జిల్లా కలెక్టర్ (పం.ఎ.), అనకాపల్లి వారి అనుమతులకు లోబడి గ్రామపంచాయితీ నగదు నిల్వలు ననుసరించి CFMS బిల్లు ద్వారా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ అకౌంటు ద్వారా చెల్లించబడును.

(సం)/- ఎ.లక్ష్మణరావు, పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ, ఎస్.రాయవరం

మహిళలకు చీరల పంపిణీ

విశాలాంధ్ర-కె కోటపాడు: నిరుపేద మహిళలను గుర్తించి ప్రతి ఒక్కరూ ఆర్థికంగా సహాయం అందించాలని విశాఖ డైరీ డైరెక్టర్ సుందరపు గంగాధర్ అన్నారు. శుక్రవారం చౌడువాడలో పాత్రికేయుడు శిలపరశెట్టి మాణిక్యం తన భార్య నూకరత్నం జ్ఞాపకార్థంగా పేద మహిళలకు చీరలు, నగదు , బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా మాణిక్యం పేద మహిళలకు సేవలు అందిస్తున్నారని , ఇదే పద్ధతిలో ప్రతి ఒక్కరూ నిరుపేదలకు సహాయం అందించాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాడి ఎరుక నాయుడు పాల సంఘం అధ్యక్షుడు కుమార వెంకటరమణ , గవర కార్పొరేషన్ చైర్మన్ శిలపరిశెట్టి బాబ్జి , పెంటకోట గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వైరల్ ఫీవర్ ల అరికట్టేందుకు ఫ్లూ వ్యాక్సినేషన్

విశాలాంధ్ర-విశాఖ సిటీ : ఐసీఎంఆర్ ఇటీవల కాలంలో విడుదల చేసిన నివేదికల ప్రకారం హెచ్3ఎన్2 వైరస్ కారణంగా సంభవిస్తున్న ఫ్లూ దేశంలో వేగంగా విస్తరిస్తుందని, ఈ వైరల్ ఉత్పరివర్తనం (స్ట్రెయిన్) కారణంగా దీర్ఘకాలపు అనారోగ్యం కలగడంతో పాటుగా ఇతర ఫ్లూ వైరస్ల కారణంగా వచ్చే అంటువ్యా?ధులతో పోలిస్తే హెచ్3ఎన్2 కారణంగా ఎక్కువ మంది హాస్పిటల్‌లో చేరాల్సి వస్తుందని విశాఖపట్నం చెందిన ప్రముఖ వైద్యులు జి గణేష్ బాబు, డాక్టర్ కె సురేంద్ర వెల్లడించారు. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండే వ్యక్తులు న్యుమోనియా, బ్రాంకైటిస్, సీజర్స్ (మూర్ఛలు) వంటి వాటితో ఇబ్బంది పడవచ్చునని, కొన్నికేసులలో హెచ్3ఎన్2 ప్రాణాంతకంగా కూడా మారుతుం దన్నారు. ఐసీఎంఆర్ డాటా వెల్లడించే దాని ప్రకారం, గత మూడు నెలల కాలంలో 10 శాతం కు పైగా ఎస్ఏఆర్ఐ రోగులు హాస్పిటల్ పాలయ్యారన్నారు. ఫ్లూ నివారించడానికి ఫ్లూ వ్యాక్సినేషన్ ప్రభావవంతమైన మార్గంగా నిలుస్తుందని, పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయించాల్సిందిగా సూచించారు. 4 ఇన్ 1 ఫ్లూ వ్యాక్సినేషన్ తో హెచ్3 ఎన్2 బారిన పడకుండా కాపాడుకోవచ్చునని, వీటితో పాటుగా మరో మూడు ఇతర ఉపరకపు ఫ్లూ వైరస్ల నుంచి కూడా రక్షణ పొందవచ్చునన్నారు. పలు ఆరోగ్య సంస్థలు ఫ్లూ వ్యాక్సినేషన్‌ను సూచిస్తున్నారని చెప్పారు.

కిటుముల పంచాయతీలో జగనన్నే మా భవిష్యత్...

విశాలాంధ్ర-చింతపల్లి: మన బ్రతుకులు మారాలంటే మళ్ళీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలని కిటుముల సర్పంచ్ జీ రమణమ్మ అన్నారు. మండలం కిటుముల పంచాయతీ లో శుక్రవారం ఆమె ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు, జగనన్నే మా నమ్మకం అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిటిసి వనుము పద్మ, ఉప సర్పంచ్ సుర్ల అప్పారావు, వైసీపీ నాయకులు పోతురాజు సన్యాసిరావు, వార్డు సభ్యులు, గృహసారథులు కలిసి ప్రతి కుటుంబంలో గడపగడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులందరినీ మీకు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అదే క్రమంలో జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుంటే మన రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందని ప్రతి ఒక్క లబ్ధిదారు ఆలోచన చేయాలని కోరారు..

మండే ఎండల్లో ఉస్సూరుమంటూనే ఉపాధి పనులు

విశాలాంధ్ర - చోడవరం : మండలంలోని లక్ష్మీపురం, దామునాపల్లి తదితర గ్రామాల్లో మండుటెండలో గ్రామీణ ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్నారు. పని ప్రదేశంలో త్రాగు నీరు వంటి కనీస సౌకర్యాలు, గిట్టుబాటు కూలీ కల్పించక పోవడంతో మండే ఎండలోనే ఉస్సూరుమంటూ ఉపాధి పనులు చేస్తున్నట్లు కూలీలు చెబుతున్నారు. చిన్న, పెద్ద, ముసలి, దివ్యాంగులతో కలసి గ్రూప్ కి 30 మంది చొప్పున దామునాపల్లికి చెందిన 70 గ్రూపులు లక్ష్మీపురం చెరువులో ఉపాధి పనులు చేస్తున్నారు. పనిముట్లు తో బాటు పని జరిపే ప్రదేశంలో టెంట్లు వేసి నీడ కల్పించడంతో బాటు, త్రాగు నీరు సౌకర్యం కల్పించాలి అనే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పనులు జరుపుతున్నారు. కనీస సౌకర్యాలు, కూలీ గిట్టుబాటు కోసం ప్రశ్నిస్తే ఉపాధి మస్తరు గైర్హాజరు తో బాటు, పనులు కల్పించకుండా వేధింపులు భరించలేక మౌనంగానే మండే ఎండను సైతం భరించాల్సి వస్తోందని మహిళలు, ఉపాధి కూలీలు ఆందోళన చెందుతున్నారు

జేఏసీ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైఖరి పై ఆందోళన

విశాలాంధ్ర-పాడేరు : రాష్ట్ర ప్రభుత్వ గిరిజన వ్యతిరేక విధానాలకు నిరసనగా అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద గిరిజన జేఏసీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఉద్యోగ ప్రజా సంఘాలు బోయ వాల్మీకి, బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చడాన్ని నిరసిస్తూ ఒకరోజు దీక్ష చేపడుతున్నారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ గిరిజన ప్రజాసంఘాలు నినాదాలు చేస్తూ తమ హక్కులు చట్టాలను పటిష్టంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని,బోయ వాల్మీకి బెంతు కొరియాలను ఎస్టీ జాబితాలో చేర్చవద్దని డిమాండ్ చేశారు. ఎస్టి కమిషన్ రవిబాబు బేషరత్తుగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన ఎమ్మెల్యే లు ఎం పి గ్రామాలలో వెళ్లి జగన్ స్టిక్కర్లు అతికించడం కాదు గిరిజనులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ కన్వీనర్ రామారావు దొర గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ముక్కి శేషాద్రి,గంగరాజు, జనసేన నాయకుడు వంపూరు గంగులయ్య, బీజేపీ నాయకులు ఉమామహేశ్వరావు,గిరిజన ప్రజాసంఘాలు, ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం లు పాల్గొన్నారు.

నిజరూప దర్శనం అంత వీజి కాదు...!



విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారి నిజరూప దర్శనం (చందనోత్సవం) ఈ ఏడాది అంత వీజి కాదని కొంత మంది అధికారులు, భక్తులు అంటున్నారు. ఈ ఏడాది చందనోత్సం కు వి.వి. ఐ.పి, వి.ఐ.పి (ప్రొటోకాల్) కు రూ.1,500/-, 1,000/- లు, సాధారణ ప్రోటోకాల్, దాతలు, ఇతర అధికారులు తదితరులకు రూ.1000/-, 300/- లు టిక్కెట్లు దేవస్థానం వారు ముద్రించటం జరుగుతోంది. అయితే వాటిలో కొన్ని అప్పద్దర్మానికి అనది కారకంగా వేళల్లో ముద్రించి విక్రయిస్తున్నారనే వాదనతో పాటు, దర్శనం పూర్తి అయ్యాక అదే టికెట్ తీసుకుని మరో వ్యక్తి దర్శనం చేసుకుంటున్నారనే అను మానాలు గతంలో ఉన్నాయి. వీటన్నిటికీ చెక్ పెట్టేందకే దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ రంగంలోకి దిగుతున్నారని విశ్వసనీయ సమాచారం.

అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలు విడుదల

విశాలాంధ్ర-యలమంచిలి: పట్టణ అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా శుక్రవారంనాడు ఎంపీపీ బోదెపు గోవింద్,అగ్నిమాపక సర్కిల్ శాఖాధికారి డి.రాంబాబులు గోడపత్రిక ఆవిష్కరించి,జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీపీ గోవింద్ మాట్లాడుతూ విపత్తులు ఎదురైనప్పుడు అగ్నిమాపక సిబ్బంది తన ప్రాణాలు పణంగా పెట్టి, ప్రజల ప్రాణ, ఆస్తులను కాపాడుతున్నారని,అనంతరం వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ సిబ్బంది, కౌన్సిలర్ మరిణీశ్వరరావు, స్థానిక వైసీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

ఒకటిగా కలిసిన ఎమ్మెల్యే గొల్ల బాబూరావు వైసీపీ నేత బొలిశెట్టి గోవిందు

విశాలాంధ్ర-యస్. రాయవరం : మండలంలోని గత కొద్ది రోజులుగా వైసీపీ నేత బొలిశెట్టి గోవిందరావు, ఎమ్మెల్యే గొల్ల బాబూరావు మధ్య ఉన్న విభేదాలు విడిచి ఒకటిగా కలిసిన సంఘటన సంతరించుకుంది. ఇటీవల కాలంలో వైసీపీ అధిష్ఠానం పలుమార్లు ఇరు వర్గాల మధ్య చర్చలు జరిగాయి. దీంతో పార్టీ పెద్దలు సూచనలు మేరకు మండలంలోని పార్టీ అభివృద్ధికి కలిసి పనిచేయాలని సూచించారు. దీంతో శుక్రవారం మండల కేంద్రం యస్. రాయవరం లో పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తాను 2009లో ఈ నియోజకవర్గంలో పోటీ చేసినప్పుడు యస్. రాయవరం మండలం వల్ల గెలుపు జరిగిందని అటువంటి మండలం అంటే ఎంతో ఇష్టం అని అన్నారు. కొద్ది కాలంగా జరిగిన సంఘటనలు వల్ల నష్టం వాటిల్లిందని మరల అందరూ కలిసి కట్టుగా పని చేసి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు. గ్రామాల్లో ప్రొటోకాల్ ప్రకారం ప్రాధాన్యత ఇస్తామని ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కొద్ది కాలం గా కలుసుకొని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, బొలిశెట్టి గోవిందరావు కలవడం వారి మధ్య విభేదాలకు తెరపడింది. సమావేశంలో జెడ్పీటీసీ కాకర దేవి, ఎంపిపి కోన లోవ లక్ష్మి, మాజీ ఎంపీపీ బొలిశెట్టి శారదాకుమారి, వైస్ ఎంపీపీ చోడిపల్లి అప్పన్న, వైసీపీ మండల కన్వీనర్ కొణతాల శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు, అద్దేపల్లి నూకినాయుడు, అల్లాడ నాగరాజు, వెదుళ్ల బంగారి, శ్రీపతిరాజు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : కలక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర-పాడేరు: అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్ పిలుపు నిచ్చారు.శుక్రవారం అగ్నిమాపక దినోత్సవం సందర్బంగా వారం రోజుల పాటు నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్సవాలను స్థానిక అగ్నిమాపక కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ, అగ్ని ప్రమాదాలు జరగా కుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్లను అధిగమించాలని, ఇళ్ళల్లో లూజు వైరింగ్, అతుకుల వైరింగ్ లేకుండా చూడాలని, బయట వైర్లు కిందికి వేలాడకుండా చూడాలని, ఎటువంటి చిన్న మరమ్మత్తులైనా వెంటనే చేపట్టాలని, పొగ తాగే వారు ఎక్కడ పడితే అక్కడ కాలిన అగ్గి పుల్లలు, సిగరెట్ ముక్కలు వేయరాదని సూచించారు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే దగ్గరలోని అగ్నిమాపక కేంద్రానికి తెలియజేయాలని సూచించారు. ప్రస్తుతం అడ్వాన్స్ సాంకేతికత అందుబాటులో ఉన్నప్పటికీ అగ్ని ప్రమాదాల నివారణ పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ముందుగా అగ్ని ప్రమాదంలో అమరులైన అగ్నిమాపక సిబ్బందికి శ్రద్ధాంజలి ఘటించిన కలక్టర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేశారు. అనంతరం అగ్ని ప్రమాదాలను నివారించటానికి తీసుకోవలసిన చర్యలపై అగ్నిమాపక శాఖ ముద్రించిన కరపత్రాలు, గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రచార రథాన్ని జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తుహిన్ సిన్హా, జేసి శివ శ్రీనివాసు, జిల్లా అగ్నిమాపక అధికారి పి. శ్రీనివాసరావు, అగ్నిమాపక కాయాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జేఏసీ ఆధ్వర్యంలో ఒకరోజు నిరాహార దీక్ష కార్యక్రమం!

విశాలాంధ్ర-పెదబయలు: శుక్రవారం అల్లూరి సీతారామ జిల్లా పెదబయలు మండల కేంద్రం లోగల డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం అవరణంలో, పెదబయలు మండల కమిటీ అధ్వర్యంలో, ఎస్టి జాబితా లో బోయా వాల్మీకి బేంతు ఒరియా తెగలను చేర్చారని నిరహదీక్ష కార్యక్రమం జేఏసీ నిర్వహించగా ఈకార్యక్రమానికి ఉద్యోగ ఉపాధ్యాయ విద్యార్థి మేధావులు మహిళలు హాజరైనారు ఈ సందర్భంగా మాజీ ఎంపిపి వెచ్చంగి కొండయ్య మాట్లాడుతు, గత నెల 24న ఆంధ్రప్రదేశ్ సిఎం జగన్ మోహన్ రెడ్డి బోయ వాల్మీకి బెంత్ ఒరియా తెగలను ఎస్టి జాబితాలో చేర్చాలని తీర్మాని రద్దుచేయాలని మార్చి 31న మన్యం బంద్ చేసిన ,ఆదివాసీ ఎంపి ఎమ్మెల్యేల చిమకుట్టినంత స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్లు దున్నపోతు మీద వర్షపు నీరు పడుతున్నట్లు గా హాయిగా ఉన్నారని ధ్వజమెత్తారు, ఎస్టి రిజర్వేషన్ పై తూట్లు పొడుస్తోంటే నోరు తెరచి మాట్ల కుండ మౌనం వహిస్తున్నారని విమర్శించారు,అలాగే గిరిజన సంఘం నాయకులు బోండా సన్నిబాబు మాట్లాడుతు అసెంబ్లీ ప్రవేశ పెట్టినబోయ వాల్మీకి బెంతు ఒరియా తీర్మనని ఎస్టి ఎమ్మెల్యే వ్యతి రేకించలని లేనియెడల ఆదివాసీ ప్రజానీకంలో పెద్దయెత్తున ఆందోళన కార్య క్రమం చేస్తామని హెచ్చరించారు, అలాగే జెఎసి మండల నాయకులు మరిచెట్టు పోతురాజు మాట్లాడుతు రాజకీయాలకు అతీతంగా రిజర్వేషన్ పోరాట నికి అందరు కలసి కట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు, ఎస్టి ఎమ్మెల్యే ఎంపి ఎస్టి చైర్మన్ కమిటీ సభ్యులూ తదితరులు రాజకీయ అధికారం అనుభవిస్తున్న ప్రతి ఒక్కరూ తమ తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బొంజు బాబు సీతగుంట పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ బి. గంగాధరం గిరిజన సంఘం నాయకులూ కొమ్మ పృధ్వీరాజ, పైన తెలిపిన అంశాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరి మార్చుకోవాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వెంకటప్పారావుకు జ్యోతిరావు పూలే ఎక్సెలెంట్ అవార్డు

విశాలాంధ్ర-అచ్యుతాపురం: విద్యార్థులకు విద్యతోపాటు సామాజిక సేవ అలవర్చడంలో కృషి చేస్తున్నందుకు మారిశెట్టి వెంకట అప్పారావు మాస్టారుకి 2023 సంవత్సరానికి గాను మహాత్మ జ్యోతి రావు పూలే ఎక్సెలెంట్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 16న తిరుపతిలో దుర్గాభాయి దేశ్‌ముఖ్ ప్రాంగణంలో మాజీ ఉమ్మడి రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ చంద్రకుమార్ చే ఈ అవార్డు గ్రహించనున్నట్లు పూలే టీచర్స్‌ఫెడరేషన్ తెలియజేసినట్లు తెలిపారు.

ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలి

సామాజిక న్యాయం జరగాలంటే అంబేద్కర్ విధానాలు పాలకులు అవలంబించాలి...

అంబేద్కర్ జయంతి వేడుకల్లో పలువురు వక్తలు..

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: సామాజిక అసమానతలు రూపుమాపేందుకు అంబేద్కర్ చెప్పిన మార్గాలను నేటి పాలక ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని పలువురు వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు సందర్భంగా అంబేద్కర్ భవనంలో నిర్వహించిన భారీ సభలో ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సొసైటీ గౌరవ అధ్యక్షులు జి అర్జున , అధ్యక్షులు బొడ్డు కళ్యాణ్ రావు, ప్రధాన కార్యదర్శి, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జే వి ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడడం ద్వారానే సామాజిక ఆశ్రమానితులు రూపుమాపుతాయని, వెనుకబడిన వర్గాలకు ఉపాధి, ఉద్యోగాలు లభిస్తాయని వక్తలు అన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణకై జై భీమ్ అంటూ గట్టిగా నినందించారు. ఆచార్యులు సి ప్రజ్ఞ, పి అర్జున, కేజీహెచ్ అసిస్టెంట్ డైరెక్టర్ సిహెచ్ శ్రీనివాసరావు, డిప్యూటీ కలెక్టర్ కే జ్ఞాన వేణి, అనకాపల్లి సబ్ రిజిస్టర్ బంగారి వెంకటేశ్వరరావు, ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ జి సుధాకర్ రావు, ఆదాయ పన్ను ల శాఖ డిప్యూటీ కమిషనర్ డి సుందర్ రావు, హెచ్ పి సి ఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ కే వెంకటేశ్వర్లు, డిహెచ్ పి ఎ.స్ నాయకులు జి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు

కోడి కత్తి అంశాన్ని దారి మళ్లించేందుకు గీతంపై కక్ష

మాజీ మంత్రి బండారు

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: కోడి కత్తి అంశాన్ని దారి మళ్ళించేందుకే గీతం కాలేజీ పై సీఎం జగన్మోహన్ రెడ్డి కక్ష సాధింపు చర్యలకు దిగారని మాజీమంత్రి బండారు సత్యనారా యణమూర్తి అన్నారు. విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో, మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ గీతం విశ్వవిద్యాలయం చుట్టూ అర్ధరాత్రి పోలీసులను మోహరించడం ఘోరం అని, 3 ఎకరాల స్థలం స్వాధీనం చేసుకోడానికి ఇంత రాద్ధాంతం చేస్తారా అని ప్రశ్నించారు. గీతం స్థలం విషయంలో కోర్టు అక్టోబర్ లో స్టే కూడా వచ్చిందని, పరిక్షలు రాస్తోన్న సమయంలో వారిని భయాందోళనలకు గురిచేస్తారా అన్నారు.వెయ్యిమంది పోలీసులతో హడావిడి చేయడం దేనికి అని, ఆరు నెలల తర్వాత నీవు ఎక్కడ వుంటావో తెలీదని సీఎం జగన్ ఉద్దేశించి మండిపడ్డారు. కోడి కత్తి కేసు డ్రామా అని ఎన్ఐఏ తేల్చిందని, జగన్ కు సిగ్గుందా, ఇన్నాళ్లూ అబద్ధాలు ప్రచారం చేస్తావా అన్నారు. ఒక దళితుడ్ని జైల్లో పెట్టించి, హర్ష మీద నెట్టేసి, టిడిపి మీద దుష్ప్రచారం చేసి సానుభూతి పొందాలని చూస్తావా నీ అంత దిగజారుడు రాజకీయాలు ఎవరూ చేయరని అన్నారు. కోడి కత్తి కేసు బాగోతం బైటకు వచ్చేసరికి అందరి దృష్టి మరలించేందుకు గీతం పై పోలీసులను పంపుతారా అన్నారు. బాబాయ్ హత్య కేసుకూడా త్వరలో బైటకు వస్తుందని, కులం మీద కుట్ర చేస్తావా, ఒక కులాన్ని టార్గెట్ చేస్తూ వేధింపులకు పాల్పడతావా అన్నారు. గీతం స్థల వివాదంపై కోర్ట్ లో స్టే వుందని, అలాంటపుడు అర్ధరాత్రి పోలీసులతో ఎలా చొరబడతావని ప్రశ్నించారు. భీమిలి టిడిపి ఇన్చార్జ్ కోరాడ రాజుబాబు మాట్లాడుతూ కోడి కత్తి కేసులో వాస్తవాలు వెలుగులోకి రావడంతో గీతం పైకి వెళ్లి దృష్టి మళ్ళేందుకే ఫెన్సింగ్ పేరిట ఉద్రికత పరిస్థితులు నెలకొల్పారన్నారు. స్టీల్ ప్లాంట్ ను కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం బిడ్ కు సిద్దపడటం జగన్ కు సిగ్గుచేటని,ఆ వైఫల్యాన్ని దృష్టి మరల్చాలని గీతం మీదకు రావడం అన్యాయమన్నారు.రుషికొండ పై అక్రమ తవ్వకాలపై అటవీ పర్యావరణ మంత్రిత్వ శాఖ తప్పు పట్టడాన్ని జీర్ణించుకోలేకపోయారని, పాపాలు పండి జైలుకు వెళ్లే రోజు జగన్మోహన్ రెడ్డికి దగ్గర పడిందని మండిపడ్డారు.

భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి

రాజ్యాంగ నిర్మాతకు నగర పోలీస్ కమిషనర్ ఘన నివాళులు

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, స్వర్గీయ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి పురస్కరించుకుని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ సి.యం. త్రివిక్రమ వర్మ, డాబా గార్డెన్స్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి , నగర పోలీసు కమిషనరేట్ నందు అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించినారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత,ఆర్థిక వేత్త, న్యాయ కోవిదుడు, రాజకీయవేత్త, అయిన అంబేద్కర్ ఆ రోజుల్లో ఎమ్మెస్సీ, 1921లో లండన్ స్కూల్ ఆఫ్ ఏకనామిక్స్, పి. హెచ్. డి. 1927 లో కొలంబియా విశ్వవిద్యాలయం వంటి ఉన్నత విద్యాలయల్లో చదువుకొని, భారతదేశాన్ని లౌకిక గణతంత్ర,ప్రజాస్వామిక రాజ్యంగా తీర్చిదిద్దేందుకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనుసరించిన కార్యాచరణ మహోన్నతమైనది అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సీపీ తో పాటు గా డి.సి.పి (క్రైమ్స్) జి.నాగన్న , స్పెషల్ బ్రాంచ్ ఏ.డి.సి.పి జీ.గంగాధర్ ,ఏ.డి.సి.పి (అడ్మిన్) ఎమ్.అర్.కె రాజు , ఇతర పోలీసు ఉన్నతాధికారులు, పోలీసు మినిస్టీరియల్ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మేయర్ ఆధ్వర్యంలో...అంబేద్కర్ విగ్రహావిష్కరణ

జీవీఎంసీ జోన్ 4 లో పబ్లిక్ హెల్త్ డ్రైవర్స్, కార్మికులు అంబేద్కర్ ఆశ జ్యోతి సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారతరత్న బాబాసాహెబ్ డా" బి.ఆర్. అంబేద్కర్ 132వ జయంతోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ నగర మేయర్ శ్రీమతి గొలగాని హరి వెంకట్ కుమారి చేశారు. సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి అతిధులుగా.జోనల్ కమిషనర్. శివ ప్రసాద్.అసిస్టెంట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ ఎన్ కిషోర్ జీవీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు పడాల రమణ. సిఐటియు అధ్యక్షులు పి వెంకటరెడ్డి. వైఎస్ఆర్సిపి నాయకులు గోల గాని శ్రీనివాస్. డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు బట్ట అప్పలరాజు ఏ రాంబాబు బి రామకృష్ణ పి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

జనసేన కార్పొరేటర్ డా॥ కందుల ఆధ్వర్యంలో...

కుల, మత రహిత ఆధునిక భారత దేశం కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారని విశాఖ దక్షిణ నియోజ కవర్గం జనసేన నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి పురస్కరించుకొని శుక్రవారం దక్షిణ నియోజకవర్గం లో నిర్వహించిన పలు కార్యక్రమాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాలలో పేద మహిళలకు వృద్ధులకు దుస్తులు, చీరలు పంపిణీ చేశారు. పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో నియోజ కవర్గ జనసేన నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు.

చింతూరు: అల్లూరి సీతారా మరాజు జిల్లా చింతూరులోని తెలుగుదేశం పార్టీ మండల కార్యాలయం వద్ద అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తొలుత చింతూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు జిల్లా చిన్నారెడ్డి. మండల అధ్యక్షులు పొదిలి రామారావు మండల యూత్ అధ్యక్ష కార్యదర్శులు గడ్డం సురేష్ చౌదరి శీలం కమ్మయ్య మండల కమిటీ నాయకులు సల్మాన్ రాజుగా యూనిట్ ఇన్చార్జ్ మీడియం కొండయ్య సరియన్ చిట్టిబాబు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన చేసిన సేవలను ప్రస్తుతించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చింతూరు : చింతూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో డా.బి. ఆర్.అంబేద్కర్ జయంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రత్న మాణిక్యం, కళాశాల సిబ్బంది తొలుత బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బి. ఆర్. అంబేద్కర్ కుల వివక్షతను రూపుమాపడానికి, అందరికి సమాన అవకాశాలు కల్పించడానికి కృషి చేసారని, రాజ్యాంగం ద్వారా అందరికి సమాన హక్కులు కల్పించారన్నారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ జి. వెంకట్రావు,ఎస్. అప్పన్నమ్మ , డాక్టర్. వై.పద్మ,జి.హారతి, కె. శకుంతల,వి.డి. రవి కుమార్,శైలజ , కె. శ్రీలక్ష్మి, కె. శ్రీదేవి,సి.హెచ్. రాజబాబు ,ఆర్. మౌనిక, పి.ఏడుకొండలు, పి. గౌతమి , జి. సాయికుమార్ , వై. ఇమ్మానుయేలు ,పి. అలివేలు, ద్యార్థులు పాల్గొన్నారు.

మాకవరపాలెం : మాకవరపాలెం మండల సముదాయంలో ఉన్న భరతరాజ్యాంగ రూపకర్త బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానుభావుడు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా టీడీపీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు ఆర్‌వై.పాత్రుడు, శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు, బీమబోయినపాలెం సర్పంచ్ నందకిశోర్, మాకవరపాలెం సర్పంచ్ అల్లంపల్లి శిరీష, మాకవర పాలెం ఉపసర్పంచ్ లాలం రాము, గంగవరం సర్పంచ్ సబ్బవరపు సత్యవతి, జెడ్.గంగవరం సర్పంచ్ వెంకటరమణ, నియోజకవర్గం మీడియా ఇంచార్జి కోసూరు శ్రీను, టీడీపీ సీనియర్ నాయకులు జోగిపాత్రుడు, మండల సమన్వయ కమిటీ మెంబర్ తుటిపాల శీరంరెడ్డి రమణ, దువ్వాస వెంకటగిరి, జంగాలపల్లి మాజీ ఎంపిటిసి నర్ల సత్యనారాయణ, మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చోడవరం : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 132వ జయంతి సందర్భం గా భారత కమ్యూనిస్ట్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు అధ్యక్షతన ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం అనుబంధ ప్రజా సంఘాలతో కలసి జయం తి కార్యక్రమం నిర్వ హించారు. చోడవరం రెల్లివీధి, బానయ్య కోనేరు ప్రాంతం లో ఇంటింటి ప్రచారం చేసి, రాబోయే ఎలక్షన్లలో బిజెపిని రాష్ట్రంలో వైసిపిని గద్దెదించాలని ప్రజలను కోరారు. సిపిఎం మండల కార్యదర్శి సోమిరెడ్డి నాయుడు మాట్లా డుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు సాధించాలని కేంద్రంలో బిజెపి, ఆర్.ఎస్.ఎస్ చేస్తున్న వ్యతిరేక విధానాల్ని తిప్పి కొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నేమాల హరి, మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి గోవాడ కనకమాలక్ష్మి, ఎం.డి.ఎం. కార్యదర్శి గూనురు వరలక్ష్మి, సోమాధల దేవి, ఆబోతు శ్రీనివాసరావు, పొట్నూరు మరిడయ్య, నేమాల నర్సింగరావు, నాగేశ్వరరావు. కాంతం? దాచేపల్లి గుప్తా? బొబ్బిలి దేవి? వామపక్ష పార్టీ కార్యకర్తలుపాల్గొన్నారు.

అంబేద్కర్ స్ఫూర్తితో పోరాటాలు

సీపీఐ జిల్లా సమితి సభ్యులు పడాల గోవింద్

విశాలాంధ్ర-విశాఖ : సిపిఐ 15, 16వ వార్డు హెచ్. బి.కాలనీ లాస్ట్ బస్ స్టాప్ కూడలిలో రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి జరిగింది. సీపీఐ విశాఖ జిల్లా సమితి సభ్యులు పడాల గోవింద్ అంబేద్కర్ కి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రముఖ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, ప్రముఖ రాజకీయవేత్త, కుల నిర్మూలన కోసం ఎంతో శ్రమించిన గొప్ప సంఘ సంస్కర్త అంబేద్కర్ అని అన్నారు. దేశాన్ని, రాష్ట్రాన్ని పాలిస్తున్న పాలకులు అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారన్నారు. ప్రభుత్వాల ప్రజా, కార్మికుల వ్యతిరేక విధానాలపై అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ 15వ వార్డు అధ్యక్షులు ఎస్. మధు రెడ్డి,16వ వార్డు ఏఐవైఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు ఆర్. అశోక్, కె. రమణ, నాయుడు, శ్రీను సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మాకవరపాలెం: పంచాయతీ నిధులు విడుదల చేయాలంటూ సర్పంచ్‌లు శుక్రవారం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మాకవరపాలెం తహశీల్దార్ కార్యాలయం ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం నిరసన చేపట్టారు. రాజ్యాంగ బద్దంగా సర్పంచ్‌లకు రావలసిన నిధులను విడుదల చేయలేదని, సర్పంచ్‌ల హక్కులకు భంగం కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు ఆర్‌వై.పాత్రుడు, శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు, బీమబోయినపాలెం సర్పంచ్ నందకిశోర్, మాకవరపాలెం సర్పంచ్ అల్లంపల్లి శిరీష, మాకవరపాలెం ఉపసర్పంచ్ లాలం రాము, గంగవరం సర్పంచ్ సబ్బవరపు సత్యవతి, జెడ్.గంగవరం సర్పంచ్ వెంకటరమణ, నియోజకవర్గం మీడియా ఇంచార్జి కోసూరు శ్రీను, టీడీపీ సీనియర్ నాయకులు జోగిపాత్రుడు, మండల సమన్వయ కమిటీ మెంబర్ తుటిపాల శీరంరెడ్డి రమణ, దువ్వాస వెంకటగిరి, జంగాలపల్లి మాజీ ఎంపిటిసి నర్ల సత్యనారాయణ, మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మధురవాడ : కేంద్రంలో బీజేపీ, రాష్ట్రం లో వైకాపా ప్రభుత్వాలు సాగిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక నిరంకుశ విధానాలు విడనాడాలని సిపిఐ, సీపీఎం మధురవాడ జోన్ కమిటీలు డిమాండ్ చేస్తూ ప్రచారయాత్ర ప్రారంభించాయి. శుక్రవారం భారత రాజ్యాంగ కర్త బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి రోజు శుక్రవారం స్థానిక 7వ వార్డు మల్లయ్యపాలెం లోడాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి స్థానిక పెద్దలతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించి, ప్రచారయాత్ర ప్రారంభించారు. ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేసారు. కార్యక్రమంలో సీపీఎం, సిపిఐ, జోన్ కార్యదర్శులు డిఅప్పల రాజు, వి సత్యనారాయణ, సీపీఐ నగర నాయకురాలు ఎండీ బేగం, పి వెంకన్న, జీ వెలంగినిరావు, సీపీఎం నాయకులు పి రాజు కుమార్, బి భారతి ,డి కొండమ్మ, కేవీపీ ఎన్ నాయకులు కే నాగరాజు స్థానికులు బి అప్పలరాజు, పాల్గొన్నారు.

రాంబిల్లి : మండల వ్యాప్తంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబెద్కర్ 132వ జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచదార్ల గ్రామంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి దూళి రంగనాయకులు, మండలాధ్యక్షులు వసంతవాడ దిన్ బాబులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా నేవి కొలనీలో రాంబిల్లి ఎస్సై దీనబంధు, సిపిఎం మండల కార్యదర్శి జి.దేముడు నాయుడులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారంతా మాట్లాడుతూ ప్రశ్నించడం ద్వారా సమాజంలో మార్పు తీసుకురావచ్చు అనే సిద్ధాంతాన్ని నమ్మి ఆచరించిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ఆయన రచించిన రాజ్యాంగంతో ప్రతి పేదవారికి న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాము, అప్పారావు, సూరిబాబు, తాత, ధర్మరాజు, శ్రీను, నాగేశ్వర రావు, కృష్ణ, ఎన్. నాగేశ్వరరావు, అప్పలరాజు, అంబేద్కర్ యువజన సంఘ ప్రజా ప్రతినిదులు, అభిమానులు, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పాడేరు: భారత రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ జయంతి. వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఐటిడి ఏ సమావేశ మందిరంలో డా. బి. ఆర్. అంబేద్కర్ సమావేశ మందిరంలో, సబ్ కలెక్టర్ కార్యాలంయలోను నవ భారత నిర్మాత. అంబేద్కర్ చిత్రపటానికి ఇన్చార్జ్ సబ్ కలెక్టర్, ఐటిడిఏ, పిఓ, వి. అభిషేక్ పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 50 దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి భారతీయ పౌరలకు ఎటువంటి రాజ్యాంగం అవసరమో అటువంటి రాజ్యాంగాన్ని రూపొందించారని పేర్కొన్నారు. ఐటిడి ఏ పి ఓ గా నా మొట్ట మొదటి కార్యక్రమం డా. బి. ఆర్. అంబేద్కర్ జయంతో ప్రారంభమయ్యిందని సంతృప్తి వ్యక్తం చేసారు. కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి. ఎస్. ప్రభాకర రావు, ఎం. వేంకటేశ్వర రావు, పరిపాలనాధికారి హేమలత, పి.హెచ్, ఓ అశోక్, ఐటిటి ఏ డి ఎస్ ఓ ఎల్. అప్పారావు, ఐటిడి ఏ సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ, ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వంటరి మహిళలే వీరికి టార్గెట్

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: మహిళల మెడలో పుస్తెలు నల్లపూసలు దొంగతనం చేసిన ఓ ముద్దాయిని కంచరపాలెం పోలీసులు అరెస్ట్‌చేసినట్లు డిసిపి నాగన్న మీడియా సమావేశంలో తెలియజేశారు. గత ఏడాది అక్టోబర్ 5న మురళి నగర్ రామాలయం వీధిలో రాత్రి 7 గంటల సమయంలో తెగపూడి పద్మావతి (51) ఇంటికి నడుచుకుంటూ వస్తుండగా సమీపంలో స్కూటీపై వచ్చిన ముద్దాయి 4 తులాల విలువగల నల్లపూసలు తెంపుకొని వెళ్లిపోయినట్లు ఆమె ఫిర్యాదు చేశారు. ఈ ఏడాది ఉగాది పండగ రోజున పొన్నాడ అమ్మాజీ(45) బర్మా క్యాంప్ నూకాలమ్మ గుడి నుండి మురళి నగర్ తన ఇంటికి వెళున్న దారిలో పట్టాభి తోట వద్ద ముద్దాయి తన మెడలో 6 తులాల నల్లపూసల తాడును తెంపుకుపోయినట్లు ఆమె కంచరపాలెం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన ప్రత్యేక టీం ముద్దాయి దుక్క జయరాం ను కైలాస పురం ప్రాంతంలో రెండు రోజుల క్రితం అరెస్ట్ చేసినట్లు డిసిపి క్రైమ్ నాగన్న శుక్రవారం మీడియా సమావేశంలో తెలియజేశారు. నిందితుడు నుండి రికవరీ సొత్తును, ఒక స్కూటీని స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు. ముద్దాయిని పట్టుకోవడంలో ప్రత్యేక కృషిచేసిన పోలీస్ అధికారులకు ఈ సందర్భంగా డిసిపి, ఎడిసిపి ప్రత్యేక రివార్డులు అందజేసి అభినందనలు తెలియజేశారు.

మన్యం సమస్యల పరిష్కారం కోరుతూ సీపీఐ పాదయాత్ర

విశాలాంధ్ర - కొయ్యూరు : చింతపల్లి కొయ్యూరు మండలాల సరిహద్దులో నిర్మించ తలపెట్టిన హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణ యోచనను తక్షణం విరమించుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి ఇరువాడ దేవుడు డిమాండ్ చేశారు. మన్యంలో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ మండలంలోని మంప అల్లూరి స్మారక ప్రదేశం నుండి సిపిఐ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, స్వర్గీయ కామ్రేడ్ రామరాజ్యం ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన నేతలు అక్కడ నుండి పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవుడు మాట్లాడుతూ మన్యంలో నెలకొన్న వివిధ సమస్యలతో పాటు 1/70 చట్టాన్ని వ్యతిరేకిస్తూ గిరిజనుల హక్కులను కాలరాసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన హైడ్రోపవర్ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని తక్షణం నిలిపివేయాలనే డిమాండ్ తో పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలతో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. గిరిజన హక్కులు చట్టాలను కాలరాసే విధంగా నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయని ధ్వజమెత్తారు. బోయ వాల్మీకి బెంతువరియాలను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా అసెంబ్లీలో తీర్మానం చేస్తే ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు కనీసం నోరు మెదపకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. దీనివల్ల గిరిజనులకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మంపలో నేడు ప్రారంభమైన పాదయాత్ర ఈనెల 20 వరకు కొనసాగుతుందని హైడ్రోపవర్ ప్రాజెక్టు బాధిత గ్రామమైన గానుగులలో 20న పాదయాత్ర ముగింపు చేయడం జరుగుతుందని తెలిపారు. మన్య ప్రాంత సమస్యల పరిష్కారానికి చేపట్టిన పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజలు సహకరించి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా దేవుడు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నేతలు డి కనకరాజు మొల్ల నాగరాజు గండేపల్లి నూకరాజు ఇరువాడ రాజబాబు వియ్యపు నానాజీ నాగరాజు కృష్ణ తదితరులతో పాటు అధిక సంఖ్యలో సిపిఐ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మోడీ, బీజేపీ నుంచి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం దేశాన్ని రక్షించుకుందాం

విశాలాంధ్ర - సీలేరు : మోడీ బిజెపి నుంచి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం దేశాన్ని రక్షించుకుందామని సిపిఐ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ, సిపిఎం అల్లూరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. శుక్రవారం సీలేరు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అరిపించారు. దేశంలో బిజెపి నరేంద్ర మోడీ పరిపాలన కార్పొరేట్ మతోన్మాద విధానాలను అమలు చేస్తుందని అన్నారు. ఆర్థిక విధానాలతో ప్రజలు సతమత మవుతున్నారని అధిక ధరలు నిరుద్యోగం ప్రైవేటీకరణ జిఎస్టితో భారాలు మోపుతుందని మండిపడ్డారు. రాజ్యాంగ విలువలను కాలరాస్తుందన్నారు. కాపాడుకోవాల్సిన బాధ్యత ఈ దేశ ప్రజలుగా మన అందరి మీద ఉందన్నారు. వీటితో పాటు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా షరతులు విధించి అదనపు బారాలు మోపడం ఉదాహరణ విద్యుత్ చార్జీలు పెంపు చెత్త పన్ను ఆస్తి పన్ను వ్యవసాయ మోటర్లకు మీటర్లు వంటివి ఉన్నాయని అన్నారు. విభజన చట్టంలో హామీలు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ద్రోహం చేస్తుందన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పోలవరం కడప ఉక్కు ఫ్యాక్టరీ రాజధాని నిర్మాణం .వెనుకబడిన ప్రాంతాల నిధులు ఇవ్వకపోవడం పై ఈ రాష్ట్రంలో ఉన్న అధికార ప్రతిపక్ష పార్టీలు నోరు మెతపడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిపిఐ నాయకులు సుంకర విష్ణుమూర్తి, జీకేవీధి మండల కార్యదర్శి సత్తిబాబు బుజ్జిబాబు, పాంగి ధనుంజయ్, సత్యనారాయణ. అమర్ రాజశేఖర్ మరియు పాదయాత్ర బృందం పాల్గొన్నారు. అనంతరం పాదయాత్ర ప్రారంభించారు. రాత్రికి దారకొండ బస చేయనున్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ మొల్లి హేమలత

విశాలాంధ్ర - కొమ్మాది : 5వ వార్డ్ లో గల పరదేశిపాలెం లో కార్పొరేటర్ జివిఎంసి నిధులతో చేపడుతున్న కాలువలు మరియు కల్వర్టు నిర్మాణ పనులను ఈరోజు కార్పొరేటర్ మొల్లి హేమలత పరశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హేమలత మాట్లాడుతూ నేను ఎలక్షన్ ప్రచారం లో పర్యటించి నప్పుడు వార్డ్‌లో ప్రధాన సమస్యలు అయిన త్రాగునీరు, కాలువలు కల్వర్టు లు అవసరం అని ఈ ప్రాంత ప్రజలు నా దృష్టికి తీసుకురావడం జరిందని, నేను గెలిచిన తర్వాత వార్డ్ లో గల సమస్యల పై ప్రత్యేక దృష్టి సారించి కౌన్సిల్ లో ఈ సమస్యల పై పలు మార్లు ప్రస్తావించానని, అలాగే గౌరవ మేయర్, కమిషనర్లను కలిసి మా వార్డ్ అభివృద్ధి కి సహకరించమని చాలా సార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజ నీరింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు మొల్లి లక్ష్మణరావు, వాంద్రాసి అప్పల రాజు, నాగోతి వెంకట సత్య నారాయణ, కొండపు రాజు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తీర్మానాన్ని వెనక్కితీసుకోవాలి

ఆదివాసీ జేఏసి మహా దీక్షకు మద్దతు తెలిపిన బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమామహేశ్వరరావు

విశాలాంధ్ర - పాడేరు : బోయ, బెంతు ఒరియాలను ఎస్టీ జాభితా లో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ లో చేసిన తీర్మానం తక్షణమే వెన్నక్కి తీసుకోవాలని బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు డిమాండ్ చేశారు. శుక్రవారం పాడేరు అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివాసీ జేఏసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఒక్క రోజు మహా దీక్ష కార్యక్రమం లో అయన పాల్గొని మద్దత్తు తెలిపారు.గిరిజన ప్రజలను మోసం చేస్తే ఫలితం ఎలా ఉంటుందో మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు ని చూసి తెలుసు కోవాలని రాష్ట్ర ముఖ్య మంత్రి కి తెలిపారు. గతం లో టీడీపీ ప్రభుత్వ హయాంలో కూడా బోయ వాల్మీకుల ను ఎస్టీ జాభితా లో చేర్చాలని అసెంబ్లీ తీర్మానం చేసిన ఫలితం గా నేడు ఆ పార్టీ పరిస్థితి అధ్వన్నంగా మారిందాన్నరు.కావున రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి తక్షణమే ఆ తీర్మానం రద్దు చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర గిరిజన ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణారావు, ఉత్తరాంధ్ర గిరిజన మోర్చా జోనల్ ఇంచార్జ్ కురుసా రాజారావు, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు కాకరి చిన్నయ్య,రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులు నందోలి ఉమామహేష్,అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణా,మండల నాయకులు దూరు గంగాధర్,పాంగి సురేష్,రేగం మహేష్,జోనల్ ఎస్ సి మోర్చా ఇంచార్జ్ పెనుమాక రవి కుమార్,అశోక్, పలువురు బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అవసరానికి మించి ఎరువులు వాడొద్దు

భూసార పరీక్షలపై రైతు భరోసా కేంద్రాల సిబ్బందికి శిక్షణ

విశాలాంధ్ర - చింతపల్లి : చింతపల్లి రైతు భరోసా కేంద్రం నందు మండలంలోని గ్రామ వ్యవసాయ రైతులు, ఎంపీఈఓ లకు మండల వ్యవసాయ శాఖ అధికారి కన్నబాబు ఆధ్వర్యంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త జోగారావు భూసార పరీక్ష పై శిక్షణ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్, మే నెలలలో రైతుల నుంచి మట్టి నమూనాలను సేకరించి పరీక్షకు పంపిస్తామని, తద్వారా పరీక్షల అనంతరం రిపోర్టులు ఆధారంగా సిఫారసు మేరకు మాత్రమే ఎరువులు వినియోగించాలని పోషక లోపాలు గుర్తించి అవసరమైన పోషకాలు అందించడం ద్వారా అధిక దిగుబడి పొందవచ్చన్నారు. అధికంగా అవసరానికి మించి ఎరువుల వాడకం వల్ల భూమి సారం దెబ్బతింటుందన్నారు. అనంతరం మట్టి నమూనాలు సేకరించే విధానాన్ని గురించి క్లుప్తంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు, రైతు భరోసా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

మజ్జి కుశల్ జ్ఞాపకార్థం చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం పరిధి 61వ వార్డు మల్కాపురం ప్రకాష్ నగర్ జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల వద్ద శుక్రవారం మజ్జి కుశల్ జ్ఞాపకార్థం ఆ వార్డు టిడిపి వార్డ్ అధ్యక్షులు మజ్జి సోమేశ్ ఆర్థిక సహాయం తో ఏర్పాటు చేసిన షెల్టర్ లో చలివేంద్రం మరియు అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు పాల్గొని ప్రారంభించి మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమానికి ఆర్థికంగా సహాయం అందిస్తున్న సోమేశ్ అభినందనీయుడని అంతేకాకుండా స్ఫూర్తి టీం సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు స్థానికంగా అందించినందుకు అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక స్ఫూర్తి టీం సభ్యులు తోపాటు స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గడపలోనూ మా నమ్మకం నువ్వే జగన్ నినాదం : ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర - జిమాడుగుల : ప్రజలంతా జగనన్నే మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని, సంక్షేమం కొనసాగాలని కోరుకుంటున్నారని పాడేరు శాసనసభ్యులు లిశ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి లి అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు చేసిన మోసాలను ప్రజల గ్రహించాలని, వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో పాటు నేడు ప్రజానీకం అంత లిమా నమ్మకం నువ్వే జగన్‌లి అంటున్నారని ఆమె పేర్కొన్నారు. ప్రతి గడపలనూ మా నమ్మకం నువ్వే జగన్ నినాదం వినిపిస్తుందని తెలిపారు. జి.మాడుగుల మండలం పెదలోచలి పంచాయతీ పెదలోచలి, జెర్రాయి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం, జగనన్నే మా భవిష్యత్తు - మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడేరు శాసనసభ్యులు లిశ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గడపగడపకు తిరుగుతూ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 237 గడపలను సందర్శించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న ప్రతి లబ్ధిదారున్ని కలిసి ప్రభుత్వ పాలనపైనా, ఈ నాలుగు ఏళ్లలో అందించిన సంక్షేమ పథకాల విధానాల పైనా ప్రజాభిప్రాయం అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పెదలోచలి సర్పంచ్ బోడిగి చిన్న కుమారి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడిగి మచ్చం నాయుడు, వైస్ ఎంపీపీ కుడుమల సత్యనారాయణ, పిఎసిఎస్ చైర్మన్ సుర్మాని మత్స్యకొండ నాయుడు, మండల కన్వీనర్ లంకెల కళ్యాణ్, జి.మాడుగుల సర్పంచు కిముడు రాంబాబు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బట్టి కొండబాబు, ఎంపీటీసీ పాంగి లక్ష్మి, సీనియర్ నాయకులు చిట్టిబాబు, గృహసారథులు బాయి సింహాచలం, కిమిడి ఈశ్వరమ్మ, కన్వీనర్ కళ్యాణ్, వరలక్ష్మి, శివలింగం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పలు మండలాల్లో మెగా బైక్ ర్యాలీ నిర్వహించిన ఆదివాసీలు

విశాలాంధ్ర - చింతూరు : రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసి లో ఇతర కులాల్లో ఉన్నటువంటి బోయలను బెంతు వరియాలను చేర్చుతూ అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని తక్షణమే రద్దు చేయాలని జీవో నెంబర్ 52ను రద్దు చేయాలని ఆదివాసి డివిజన్ ఆధ్వర్యంలో చింతూరు నుంచి అంబేద్కర్ విగ్రహానికి మరియు ఆదివాసి నాయకులు అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్, మల్లు దొర, గంటందొరల విగ్రహాలకు పూలమాలలు వేసి బైక్ ర్యాలీని ప్రారంభించారు చింతూరులో ప్రారంభమైన ఈ ర్యాలీ చట్టి నుంచి కుమ్మూరు మీదుగా బొజ్జరాయిగూడెం రేగులపాడు లింగాపురం అదేవిధంగా అభిచర్ల గ్రామాల మీదుగా కూనవరం మండలం చేరుకుంది. మరో ర్యాలీ ఏడుగురాళ్లపల్లి లక్ష్మీపురం ఎటపాక నెల్లిపాక మీదుగా వచ్చి కూనవరం చేరుకుంది. మధ్యాహ్నం కూనవరం సెంటర్లో సభ నిర్వహించి అనంతరం విఆర్ పురం చేరుకొని ఆదివాసి ఆటపాటలను రేకపల్లిలో ప్రదర్శించడం జరిగింది అనంతరం సభ నిర్వహించి అక్కడి నుంచి పెద్దమడపల్లి కోడేరు మీదుగా చింతూరు వచ్చి ఎర్రంపేట గ్రామంలో ముగింపు సభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో ఆదివాసి జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఆదివాసీలకు తీవ్ర అన్యాయం చేస్తూ అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని జీవో నెంబర్ 52 ను తక్షణమే రద్దు చేయాలని ఇది ప్రభుత్వానికి తెలియాలని చేసిన ప్రారంభ పోరాడమే తప్ప ముగింపు కాదని భవిష్యత్తులో జేఏసీ ఆధ్వర్యంలో ఆదివాసీలు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు జేఏసీ ఆధ్వర్యంలో ఇచ్చే పోరాట పిలుపులో ఆదివాసీలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు జల్లి నరేష్ పులి సంతోష్ కుమార్ సీసం సురేష్,చింతూరు ఎం.పి.పి సవలం.అమల, కునవరం ఎం.పి.పి పాయం.రంగమ్మ,జెడ్పిటిసి గుజ్జ.విజయ, సున్నం.వెంకటరమణ, ఇల్ల. చిన్నంరెడ్డి,కుంజ.అనిల్, కుంజ.సీతారామయ్య,కొమరం.పెంటయ్య, బుర్రక కన్నారావు, బాబుబొర్రయ్య పాయం రామారావు, కుంజ.శ్రీను, ఆదివాసి ఉద్యోగస్తులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వాడ వాడలా ఘనంగా అంబేద్కర్ జయంతి

విశాలాంధ్ర - కూనవరం : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి కూనవరంలో ఘనంగా జరుపుకున్నారు కార్పెంటర్ యూనియన్ మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు వైకాపా బిసి సెల్ రాష్ట్ర నాయకులు ఆవుల మరియదాసు మాట్లాడుతూ మతాలకు కులాలకు ప్రాంతాలకు అతీతంగా చట్టం ముందు అందరూ సమానులే అనే సమానత్వాన్ని రాజ్యాంగం ద్వారా చట్టబద్ధంగా తీసుకొచ్చిన మహా మనిషి డాక్టర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాయం రంగమ్మ జడ్పిటిసి గుజ్జ విజయ ఎంపీటీసీ కొమ్మాని అనంతలక్ష్మి కార్పెంటర్ యూనియన్ అధ్యక్షులు ఎలిపే రమేష్ మేరుకుల కార్పొరేషన్ డైరెక్టర్, దీకొండ లక్ష్మి ప్రసాద్ గంగాధర్ చినార్కూరు సర్పంచ్ సున్నం అభిరామ్ ఎడ్ల గణేష్ మోతుకూరు వెంకన్న ఎడ్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం : జై జవాన్ ఫౌండేషన్ ఆ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా పోలిపల్లి పెంటయ్య ఎర్నమ్మ దంపతులు సొంత నిధులతో నిర్మించిన అంబేద్కర్ జయంతి సందర్భంగా జై జవాన్ ఫౌండేషన్ సభ్యులు , గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరుపుకోవడం జరిపారు. దళిత సీనియర్ నాయకులు విశాఖ జిల్లా అంబేద్కర్ గారి మెమోరియల్ సొసైటీ సెక్రెటరీ సియద్రి రాంబాబు మాట్లాడుతూ డా. బీ. ఆర్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్లో జన్మించారు. దళిత వర్గానికి చెందిన ఆయన తన జీవితంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నారు. దళితుడైన కారణంగా అంబేద్కర్ను అంటరానివాడిగా చూసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొలిపల్లి పెంటయ్య ఎర్నమ్మ దంపతులు దళిత సీనియర్ నాయకుడు సియాద్రి రాంబాబు, జై జవాన్ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ ముడసల శ్రీను, ట్రెజరీ కుప్ప రామలక్ష్మి, మెరుగు రాము, దివాకర్ జరిగింది.

దేవీపట్నం : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ లో ఏజెన్సీ

మండలాల్లో దళితుల ఆశా జ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు గ్రామ గ్రామాన్న ఘనంగా నిర్వహించారు. డివిజన్ కేంద్రం రంపచోడవరం లో అంబేద్కర్ సెంటర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ మంగా బొజ్జయ్య ఆధ్వర్యంలో దళిత నేతలు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ కందుల బాబ్జి, ఇందుకూరు సర్పంచ్ కోసు లక్ష్మణ్ దొర,పోలిశెట్టి శివ రామకృష్ణ ,దేవర కన్నయ్య, సిద్దాబతుల అనిల్ కుమార్,ఇంకోటి పాండవులు,వార్డ్ మెంబెర్ శ్యామ సుందరరావు ,మనపల్లి కనకం,వరలక్ష్మి, తలారి దొర,హరీష్,తలారి కాంతరాజు, షేక్ బాబులు, ఇనకోటి నాగులుతదితరులు పాల్గొన్నారు.

పద్మనాభం : ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఉత్తరాంధ్ర టైగర్ మన అధ్యక్షులు జంగం.జోషి ఆదేశాల మేరకు ఈ యొక్క కార్యక్రమంలో జి.బి.రాజు గ్రామ పెద్దలతో కలిసి భీమిలి మండలం టి నగర్ పాలెం పంచాయితీలో గ్రామ సర్పంచ్ పొట్నూరు చంద్రశేఖర్ ఎంపీటీసీ పళ్ళ సన్యాసిరావు గ్రామ వాలంటీర్స్ గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది మీ జి.బి. రాజు విశాఖ జిల్లా సహాయ కార్య దర్శిమరియు రాష్ట్ర ఈసీ మెంబర్ మరియు తదితరులు పాల్గొన్నార్ను

రాజవొమ్మంగి : మండలకేంద్రమైన రాజవొమ్మంగి లో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132 జయంతిని ఘనంగా జరిపారు, స్థానిక అంబేద్కర్ కూడలి వద్దకు చేరుకున్న రాజకీయ నాయకులు, పలు శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులు,గిరిజన సంఘం నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం అంబేద్కర్ బలహీన వర్గాల కోసం రచించిన రాజ్యాంగ రచనను వివరిస్తూ ప్రధాన రహదారి గుండా ర్యాలీ చేపట్టారు,ఈ కార్యక్రమంలో ఎంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్పిటిసి వడుగుల జ్యోతి,సర్పంచ్ గొల్లపూడి రమణి,ఎం ఈ ఓ తాతబ్బాయి దొర, ఉపాధ్యాయ నాయకుడు బొడారపు కృష్ణ, గిరిజన సంఘం నాయకులు వంతు బాలకృష్ణ, సింగిరెడ్డి అచ్చారావు తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలి రూరల్ : మున్సిపాలిటీ పరిధిలో అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా కొత్తపాలెం గ్రామంలో శుక్రవారంనాడు యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి, కౌన్సిలర్ రాపేటి సంతోష్ , అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సత్య రావు, భాస్కరరావు, అంబేద్కర్ సేవా సంఘం నుండి నర్సింహులు, రాము, సామాజిక సమరసత వేదిక ఉపాధ్యక్షులు సూర్యబాబు, పైడిరాజు, అప్పారావు, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి : బాబాసాహెబ్ డాక్టర్ బి. ఆర్ అంబెద్కర్ కు ఘననివాళి అర్పించిన ఎంపీపీ శెట్టి నీలవేణి భారత రాజ్యాంగరూపకర్త బాబాసాహెబ్ డాక్టర్ బి. ఆర్.అంబెద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు అనంతగిరి ఎంపీపీ శెట్టి నీలవేణి.కాశీపట్నం గ్రామంలో నవచైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో అంబెద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అనంతగిరి లోని ఆయన నిలువెత్తు విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం డుంబ్రిగుడ మండల కేంద్రం లో నిర్వహించిన జయంతి వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు అంటరానితనం ఎదుర్కొన్న రోజుల్లో ఒంటరిగా పోరాడి మేధా శక్తి పెంచుకొని విదేశాలలో చదివి భారత రాజ్యాంగం రూపకల్పన చేసిన పోరాట పటిమను ప్రతీ ఒక్కరూ అలవారుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో కో అప్షన్ సభ్యులు షేక్ మదీనా, కాశీపట్నం మాజీ సర్పంచ్ దేముడు, పుష్పనందం, ఎర్రిబాబు, కంటా రాజు, జడ్పీటీసీ దీసరి గంగరాజు, ఉద్యోగులు భాస్కరరావు, టోకూరు సర్పంచ్ మోసియా, వైస్సార్సీపీ రాష్ట్ర ఎస్ టిసెల్ ప్రధాన కార్యదర్శి శెట్టి గంగాధర స్వామి పాల్గొన్నారు.

హుకుంపేట : బోయ, వాల్మీకులను ఎస్టీలో చేర్పించటం రాజ్యాంగానికి స్ఫూర్తికి విరుద్ధం అన్ని ఉద్యోగ సంఘా, గిరిజన సంఘ నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలో అంబెద్కర్ విగ్రహం వద్ద నుంచి ప్రభుత్వం పాఠశాల వరకు అఖిల పక్ష్య నాయకులు, ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘ, గిరిజన సంఘ నాయకులు విద్యార్థులతో కలసి భారీ ర్యాలీ నిర్వహించి అరకు పాడేరు ప్రధాన రహదారిపై మానవహారం నిర్వహిం చారు. అనంతరం అంబెద్కర్ జ యంతి పురష్కరించుకోని చిత్రప టానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేపట్టా రు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెంకట పూర్ణిమ, ఎంపిటిసి కే రమ్మ, మాజీ జెడ్పిటిసి కే కాసులమ్మ, అండిబా సర్పంచ్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు కోటి బాబు, చిన్నారావు, వైఎస్ఆర్ సిపి గౌరాధ్యక్షులు చిన్న సత్యం, పలు పార్టీలకు చెందిన నాయకులు, అనిల్, సింహాచలం ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మునగపాక : మండల కేంద్రమైన మునగపాకలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు.ఏపీ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి ప్రపంచంలోనే మరే ఇతర రాజ్యాంగం సరితూగదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మళ్ల జయమ్మ, జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, మండల వైసీపీ అధ్యక్షుడు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు,గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు, ఎంపీటీసీలు సూరిశెట్టి రాము,బోడకుర్తి గణేష్, ఎలమంచిలి మార్కెట్ కమిటీ చైర్మన్ పిల్లి అప్పారావు, పొలమేర గణేష్,3వ వార్డు సభ్యులు బొడ్డేడ అప్పల నాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు కోనపల్లి రామ్మోహన్రావు, తిమ్మరాజుపేట గ్రామ ఉపసర్పంచ్ కాండ్రెగుల్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి : సమాజంలో అన్ని వర్గాలు సమానంగా ఎదగాలన్న లక్ష్యంతో రాజ్యాంగాన్ని రచించిన డా.అంబేద్కర్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని వైసీపీ నగర అధికార ప్రతినిధి, నాయుడుతోట హెల్పింగ్ హేండ్స్ స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకుడు యతిరాజుల నాగేశ్వరావు అన్నారు. అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా అప్పలనర్సయ్య కాలనీలో గల హెల్పింగ్ హేండ్స్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అలాగే మహిళలకు చీరలు పంపిణీ చేసారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సమసమాజ స్థాపనకు అంబేద్కర్ ఎంతో క్రుషిచేసారని కొనియాడారు. ప్రపంచం మెచ్చే ధ్రుఢమైన రాజ్యాంగాన్ని మనకు కానుకగా అందించారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అంబేద్కర్ అడుగుజాడల్లో పాలన సాగిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో హెల్పింగ్ హేండ్స్ ప్రధాన కార్యదర్శి కంచిపాటి జగదీశ్, సభ్యులు కుమార్, ప్రకాశ్, శంకర్, అప్పారావు, నాగరాజు, శ్రీనివాస్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ : వి.ఎం.ఆర్.డి.ఏ. లో భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని చిత్ర పటానికి వి.ఎం.ఆర్.డి.ఏ. కార్యదర్శి సీహెచ్. రంగయ్య పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయాలు అందరికీ ఆదర్శనీయమని, నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు. ఈ కార్యక్రమంలో వి.ఎం.ఆర్.డి.ఏ. మేనేజర్ పి.హేమంత్ కుమార్, పరిపాలనా అధికారులు లక్ష్మీ నారాయణ , నాగభూషణం, సీనియర్ అసిస్టెంట్ రాజ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాది : డా.బీఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా జీవీఎంసీ జోన్ 2 పరిధి 6వ వార్డు పిఎం పాలెం లో గల అంబేద్కర్ విగ్రహానికి పార్లమెంటరీ తెలుగు యువత కార్యదర్శి గరే గురునాథ్ అధ్వర్యంలో శుక్రవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. గురునాథ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, డా.బీఆర్.అంబేద్కర్ భారత దేశం మొత్తం గర్వించదగ్గ తత్వవేత్త అని పేర్కొన్నారు. అంబేద్కర్ సేవలు ఎప్పటికీ మరిచిపోలేమని ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో వార్డు బీసీ సెల్ అధ్యక్షులు రెడ్డి సత్యన్నారాయణ, బీసీ ఉపాధ్యక్షులు సుంకర నూకరాజు, మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ భాష, శ్రీను, రాజు, బాలరాజు, కరీం తదితరులు పాల్గొన్నారు.

విశాఖ : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా చినగదిలి నంబర్ 3 ఎస్సీ బాలుర హాస్టల్ వార్డెన్ జి. ప్రసాద్, ఏఐఎస్ఎఫ్

జిల్లా కార్యదర్శి యు.నాగరాజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఎస్సీ, ఎస్టీలకి మాత్రమే సంబంధించిన వ్యక్తి కాదని అన్నారు. ఆయన దేశానికి రాజ్యాంగం నిర్మించారన్నారు. ఈ రోజు దేశంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలో ముందుకు వెళ్తున్నారని, దానికి ప్రధాన కారణం అంబేద్కర్ అని అన్నారు. కానీ కొందరు మతోన్మాదులు అంబేద్కర్.. ఎస్సీ, ఎస్టీలకు చెందినవాడని పేర్కొనడం దుర్మార్గమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ.. బాలుర, బాలికల హాస్టళ్ల విద్యార్థులకు అందుబాటులో స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



అచ్యుతాపురం : మండలంలో వాడ వాడలా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన అచ్యుతాపురంలో వైస్ ఎమ్పిపి అల్లంపల్లి లక్ష్మి చేతుల మీదుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళిలర్పించారు. అచ్యుతాపురం పంచాయితీ సర్పంచ్ కూండ్రపు విమలానాయుడు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళిలర్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటాలు చేసిన మహెూన్నతి వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అమ్మాజి, సచివాలయం సెక్రటరీ మనోహర్, తట్టా రాజు, ఉష చిట్టిబాబు, వాలంటీర్లు పాల్గొన్నారు.

కొయ్యూరు : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధిద్దామని ఎంపీపీ బడుగు రమేష్ పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా రాజేంద్రపాలెం లో గల అంబేద్కర్ విగ్రహానికి ఎంపీపీ బడుగు రమేష్ ఆధ్వర్యంలో వైసీపీ నేతలు సిపిఐ మండల కార్యదర్శి ఇరువాడ దేముడు కనకరాజుల ఆధ్వర్యంలో సిపిఐ నేతలు సిపిఎం నేత సూరిబాబు ఆధ్వర్యంలో సిపిఎం సిఐటియు నేతలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎంపీపీ మాట్లాడుతూ విద్యావేత్త అపర మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని నేటికి ప్రభుత్వాలు తూచా తప్పకుండా కొనియాడారు.